# ప్రతిభ - ఇమాజినేషన్ తులనాత్మక పరిశీలన

పరిశోధకురాలు

ఎ. నీ ర జ

పర్యవేక్షణ

ప్రొఫెసర్ జి.వి. సుబ్రహ్మణ్యం

తులనాత్మక సాహిత్యంలో పి హెచ్. డి పట్టంకోసం హైదరాబాదు

విశ్వవిద్యాలయానికి సమర్పించిన సి ద్ధాం త వ్యా సం

అక్టోబర్ 1995

# PRATHIBHA - IMAGINATION TULANATMAKA PARISEELANA

A Thesis submitted to the University of Hyderabad
in partial fulfilment of the requirements
for the award of the degree of

DOCTOR OF PHILOSOPHY
in
Comparative Literature

By
A. NEERAJA

Supervisor
PROF. G.V. SUBRAHMANYAM

Centre for Comparative Literature, University of Hyderabad
October, 1995

...

Dated: 19.10.1995

A. NEERAJA
Ph.D. Scholar
Centre for Comparative Literature
University of Hyderabad
HYDERABAD.

This is to certify that I, A. Neeraja, have carried out the research embodied in the present thesis for the full period prescribed under Ph.D. ordinances of the University. My topic of the Ph.D. programme is "PRATHIBHA - IMAGINATION TULA NATMAKA PARISEELANA".

I declare to the best of my knowledge that no part of this dissertation was earlier submitted for the award of research degree of any University.

A. Neeraja
(A. NEERAJA)

K.K.Ranganatham                    G.V.Subrahmanyam 19.10.95
H E A D                    SIGNATURE OF THE SUPERVISOR
Centre for Comparative Literature

Professor In Charge
Centre for Comparative Literature
University of Hyderabad,
Central University P.O.
Hyderabad-500 134.

K.K.Ranganatham
DEAN OF THE SCHOOL
DEAN
SCHOOL OF HUMANITIES
University of Hyderabad.
Hyderabad-500 134

## కృ త జ్ఞ త లు

ప్రతీక - ఇమాజినేషన్ తులనాత్మక పరిశీలన అనే అంశం గురించి పరిశోధనకు నన్ను ఎన్నుకున్న తులనాత్మక సాహిత్య అధ్యయనశాఖకి మనః పూర్వక కృతజ్ఞతలు.

పరిశోధనకు సంబంధించిన విషయాలను చర్చిస్తూ, చక్కని సలహాలను అందించి, కావలసిన పుస్తకాలను ఇచ్చి పరిశోధన సక్రమంగా కొనసాగి పూర్తి కావడానికి ప్రోత్సాహన్ని అందించిన పర్యవేక్షకులు ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం గారికి కృతజ్ఞతాభివందనాలు.

నా పరిశోధనా వ్యాసానికి కావలసిన వ్యాసాలను, అమూల్యమైన సలహాలను అందించిన ముదిగొండ వీరభద్రయ్యగారికి. ఈ అధ్యయనం కొనసాగడానికి ప్రోత్సహించిన తులనాత్మక సాహిత్య శాఖాధిపతి మరియు మానవీయ విభాగాధిపతి ఆచార్య కె.కె. రంగనాథాచార్యులు గారికి కృతజ్ఞతలు.

నా యీ పరిశోధనలో సలహా సహకారాలను అందించిన స్నేహితురాలు పద్మజకు, గౌరీశంకర్ గారికి, పరిశోధన పూర్తికావడానికి ప్రోత్సాహన్ని అందించిన కుటుంబ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.

...

## వి ష య  సూ చి క


| | | |
|---|---|---|
| 1. | ప్రవేశిక | 1 - 6 |
| 2. | కవి - కావ్యహేతువులు ప్రతిభా ప్రాముఖ్యం | 7 - 18 |
| 3. | భారతీయ అలంకార శాస్త్రాలలో ప్రతిభను గూర్చిన పర్యాలోచన | 19 - 41 |
| 4. | పాశ్చాత్యుల దృష్టిలో కావ్యోత్పత్తి - హేతువులు | 42 - 61 |
| 5. | ప్రతిభ - ఇమాజినేషన్ | 62 - 73 |
| 6. | ప్రతిభా ప్రదర్శకాలు | 74 - 93 |
| 7. | ఉపసంహారం | 94 - 100 |
| 8. | ఉపయుక్త గ్రంథసూచి | 101 - 110 |


...

# ప్రవేశిక

మానవుని సృజనాత్మక శక్తి, కళల ద్వారా వ్యక్తమవుతుంది. కళ అనే పదాన్ని స్థూలంగా అన్ని కళలకు వాడుతున్నా లలితకళల పరంగానే ఎక్కువగా వాడడం కనిపిస్తుంది. ఇదే ఆలోచనా ధోరణి భారతీయ, పాశ్చాత్య ఆలంకారికులలో కూడా కనిపించడం గమనార్హం.

మనం మన అనుభవాల ద్వారా పొందిన విషయాలను నూతన విధానంలో ఒక రూపంగా మార్చుకుంటాం. ఈ సంక్లిష్టమైన భావుకతనే కళారంగంలో 'సృజనాశక్తి' అంటారు. కళ అనేది సుందరమైన సృజన. అలా అని మానవుడు చేసే ప్రతి అందమైన సృష్టి మాత్రమే కళ. కళ అనేది కల్పన, వాస్తవాల సమ్మేళనంగా ఉంటుంది. లలిత కళలలో కల్పనకు పెద్దపీట వేయడం కనిపిస్తుంది. సృజన కార్యాన్ని మూడు విధాలుగ విభజింపవచ్చు. అవి :- ప్రత్యక్ష నిర్మాణరీతి, స్మృతి నిర్మాణరీతి, పరోక్ష నిర్మాణ రీతి. మొదటిది ఉన్నది ఉన్నట్టుగా చెప్పటం. కళ్ళ ముందు ఉన్న దానిని యథాతథంగా సృజించడం. ఇందులో కళాకారుని కల్పనాశక్తికి ఎక్కువ అవసరం ఉండదు. రెండవది తాను చూసిన దానిని జ్ఞాపకశక్తి ఆధారంగా పునర్నిర్మించడం జరుగుతుంది. ఇందులో కల్పనాశక్తి అవసరం కొంతవరకు మాత్రమే ఉంటుంది. మూడవది తాను చూడని దానిని భావించి చెప్పడం. ఇందులో కల్పనా శక్తిది పెద్ద పీట. ఈ కోవకు చెందినదే కావ్యకళ. ఈ కల్పనా శక్తినే 'Imagination' అంటారు!

కళాకారుని ప్రతిభవల్ల కావ్యం అవతరిస్తుంది. కావ్యకర్తను కవి అంటారు. అయితే ఈ ప్రతిభ కళాకారునిలో సహజంగా ఉన్నా కావ్యావతరణ జరిగేలోపు కళాకారుని మానసిక స్థితిలో మార్పువస్తుంది. కళాకారుడు తాను చూసిన దానిని, కల్పనను జోడించి తన ప్రతిభ ద్వారా కావ్యాన్ని ఆవిష్కరిస్తాడు.

కళాకారుడు తాను ఎప్పుడో చూసిన దానిని మనసులో భద్రపరచు కుంటాడు. దీనినే మానసిక శాస్త్ర వేత్తలు అచేతన(Sub lime) అంటారు. ఈ అచేతన నుండే కావ్యం వస్తుంది. కళాకారుని అచేతనలోని భావాలు చేతన ద్వారా బయటికి కావ్యరూపంలో వస్తాయి. కళాకారుడు తన ప్రతిభకు, లోకానుకరణ, కల్పనలను జోడించి కావ్యాన్ని వెలయించే లోపు ఒక విధమైన అలౌకికస్థితిని అనుభవిస్తాడు. ఆ స్థితినే మనపూర్వులు ' సమాధి స్థితి ' అని పేర్కొన్నారు. ఈ సమాధిస్థితిని తపస్సుచేత ఋషులు పొందేవారు. తపస్సు అనేది ఒక ఆత్మదండన. ఈ ఆత్మదండనే కవికి కావాలి. దీన్నే పూర్వ భారతీయ అలంకారికులైన దండి, రుద్రట, రాజశేఖరులు, వాల్మీకి, వ్యాసాది కవుల్లో చూశారు. అందువలననే 'నానృషిః కురుతే కావ్యమ్' అని పేర్కొన్నారు. కవి అయిన ప్రతివాడు సమాధిస్థితి ని అనుభవిస్తాడు. ఈ స్థితి చాలా ఉన్నతమైనది. సమాధి స్థితిని పొందకుండా వ్రాసే కావ్యాలు సాహిత్య స్థాయిని పొందడంలేదు. కవి మామూలు మనిషి స్థాయి నుండి ఋషి స్థాయికి ఎదిగి కావ్యరచన చేయాలి.

కవిత్వంలో అనుకరణం, అంటే లోకానుకరణం ఉంటుంది. అనుకరణ ఒక మనిషి ప్రభావం మరో మనిషి మీద పడడం వలన వస్తుంది. లోకంలో ఒక మనిషి మరో మనిషి వలన ఎందుకు ప్రభావితుడౌతాడు. ఒకడు తనకు నచ్చిన ఒక మహాగుణం ఎదుటివానిలో ఉజ్జ్వలంగా ఉన్నందు వలన దాన్ని అనుసరిద్దామని అనుకుంటాడు. అంటే అతనిలో అసలు గుణంలేదని కాదు. బీజప్రాయంగా ఉంటుంది. అది అభిరుచిగా అంతర్నిగూఢంగా ఉంటుంది. ఎదుటి వానిలో అది ఫలరూపంగా ప్రత్యక్షమైనపుడు తద్భావభావనంలో బీజప్రాయమైన అతని అభిరుచి అంకురించి ఫలించి పరిణతి చెందుతుంది.

అసలు అభిరుచియే లేకపోతే ఎదుటివాని గుణంలో రుచి కలగడం సాధ్యం కాదు. '' ప్రభావితునిలో ప్రసుప్తంగా ఉన్న ప్రవృత్తిని ప్రబోధించి ప్రజ్వలింపచేయుటయే ప్రభావస్వభావం.'' ఈ ప్రభావ ఫలితమే కళాకారుని సృజన వ్యాపారం. అది కవిత్వ రూపంలో బయటికి వస్తుంది.

'' కవిత్వం యొక్క మాధ్యమం శబ్దం. శిల్ప, చిత్ర కళల్లో, ఎలా రచించినా ఏదో ఒక 'మూర్తి' సామాజికునికి కన్పించడం ఒక గొప్ప సౌలభ్యం. ఈ సౌలభ్యం కవితాకళలో లేదు. శబ్దానికి కవి సామాజికునికి అందించదలచిన 'రూపం' లేదు. శబ్దం యొక్క అర్థం సామాజికునికి మనసులో కల్పించే రూపం మాత్రమే. అది కవి ఉద్దేశించిన దానికి ఎప్పుడూ సరిపోదు. అందువల్ల, శబ్దం ఇస్తున్న 'అసమగ్ర చిత్రం' లో నుంచే కవి తన ప్రజ్ఞ చేత శబ్దాన్ని ఇంకా శక్తిమంతం చేసి దాన్నుంచి సమగ్ర భావాన్ని రాబడతాడు.[3]

మానవుడు ఎక్కడ జీవించినా భావ సారూప్యత కనిపిస్తుంది. మానవజాతిలోనే ఏకత్వంలో భిన్నత్వం, భిన్నత్వంలో ఏకత్వం ఉంది. మానవుడు ఏ కాలానికి చెందినా, ఏ దేశానికి చెందినా అతని ఆలోచనాధోరణి ఒకే విధంగా ఉంటుంది. భాష మారవచ్చు. చెప్పే విధం మారి ఉండవచ్చు. కాని సారాంశం మాత్రం ఒకటే. దీనికి ఉదాహరణగా జానపద సాహిత్యాన్ని తీసుకోవచ్చు. '' లాలిపాట ఆంధ్ర దేశంలోనూ ఉంది. కర్నాటకంలోనూ ఉంది. ఆఫ్రికాలోనూ, అమెరికాలోనూ ఉంది.[4]

ప్రస్తుతం ప్రపంచంలో అన్ని రంగాలలోనూ సాదృశ్యాలను, సారూప్యాలను చూడడం జరుగుతోంది. అది సాహిత్యంలో ఇంకా వేగంగా జరుగుతుంది. నాగరికత, సంస్కృతిని పోషించేది సాహిత్యం. భారతీయ, పాశ్చాత్య మేధావుల తాత్త్విక చింతన ఇంచుమించు ఒకటే అని ప్రతిభ - ఇమాజినేషన్ల మీద చేయబోయే వివేచన వల్ల తెలుస్తుంది.

కావ్యహేతువులు అంటే ఏమిటి, వాటిలో ప్రతిభ యొక్క స్వరూపం ఏమిటి, అది ఏ విధంగా ఏర్పడుతుంది, కావ్యం యొక్క విలువ ప్రతిభ వల్ల ఏ విధంగా మారుతుంది. మొదలగు విషయాల గురించి భారతీయ అలంకారికులు, పాశ్చాత్య అలంకారికులు విస్తృతమైన చర్చ చేశారు. ప్రస్తుతం మొదట కవి, కావ్య హేతువులు, ప్రతిభాప్రాముఖ్యం గురించి భారతీయ అలంకారికులు చెప్పిన ముఖ్యమైన కొన్ని అంశాలను గమనించటం అవసరం. భరతుని దగ్గర నుండి లాక్షణికు లందరూ కావ్యహేతువుల గురించి మాట్లాడారు. అయితే వారు కావ్య హేతువులు అన్న పదాన్ని వాడలేదు. కాని కవికి కావలసిన సామాగ్రిని అంతా చెప్పారు. తరువాత ప్రకరణంలో సంస్కృత లాక్షణికులు, ఆధునికులు ప్రతిభను గురించి చెప్పిన విషయాలను వివేచించడమౌతుంది.

పాశ్చాత్య అలంకారికులు కూడ ఇమాజినేషన్ మీద విస్తృతమైన చర్చ చేశారు. మూడవ ప్రకరణంలో పాశ్చాత్య అలంకారికులు ఇమాజినేషన్ మీద చేసిన తాత్త్విక చింతనను సమీక్షించడమౌతుంది.

భారతీయ అలంకారికులు ప్రతిభ మీద మాట్లాడగా, పాశ్చాత్య అలంకారికులు ఇమాజినేషన్ మీద మాట్లాడారు. అయితే ప్రతిభ గురించి భారతీయాలంకారికులు చెప్పిన విషయాలనే పాశ్చాత్యులు ఇమాజినేషన్ మీద చెప్పారు. ప్రతిభ - ఇమాజినేషన్‌లను తులనాత్మకంగా పరిశీలిస్తే వాటిని గురించిన సమగ్ర అవగాహన ఏర్పడుతుంది. ప్రతిభ-ఇమాజినేషన్‌ల ఫలితంగా అలంకారాలు, భావచిత్రాలు, ప్రతీకలు ఏర్పడతాయి. అలంకారాలు, భావచిత్రాలు, ప్రతీకలు ప్రతిభాప్రదర్శకాలు. ఐదవ ప్రకరణంలో ప్రతిభ - ఇమాజినేషన్‌ల ద్వారా ఏర్పడ్డ అలంకారాలు, భావచిత్రాలు, ప్రతీక మొదలగు విషయాల గురించి పరిశీలించటం

సమంజసమౌతుంది. చివరగా ఉపసంహారం. ఇదీ స్థూలంగా ఈ పరిశోధనాంశ రచనా ప్రణాళిక.

...

## వ్యాపికలు


1. శ్రీ సూర్యదేవర సంజీవదేవ్, శ్రీ చేమకూరి, శేషగిరిరావు, లలితకళలు సమీక్ష వికసన చరిత్ర, యువభారతి, సికింద్రాబాదు, 1983, పుట. 10.

2. జి.వి. సుబ్రహ్మణ్యం, ఆంధ్రసాహిత్యవిమర్శ ఆంగ్ల ప్రభావం, యువభారతి, సికింద్రాబాదు, 1983, పుట. 13.

3. ముదిగొండ వీరభద్రయ్య, కళాతత్త్వశాస్త్రం మౌలికాంశ వివేచన, జాతీయ సాహిత్య పరిషత్తు, హైదరాబాదు, 1993, పుట.85.

4. ఆర్వియస్ సుందరం, ఆంధ్రుల జానపద విజ్ఞానం, యువభారతి, హైదరాబాదు, 1982, పుట. 8.


...

# కవి - కావ్య హేతువులు
# ప్రతిభా ప్రాముఖ్యం

## కవి - కావ్యస్రష్ట

కావ్య హేతువుల గురించి చర్చించటానికి ముందు కావ్యస్రష్ట గురించి కూడా చెప్పుకోవలసి ఉంది. వైదిక మంత్రాలలో కవి శబ్దాన్ని 'పరమాత్మ' అనే అర్థంలో వాడారు. క్రమంగా అది ఋషి పరంగా వాడబడింది. 'నానృషిః కురుతే కావ్యమ్'' 'కవయః క్రాంత దర్శినః' అనే లోకోక్తులు కవి అనగా ఋషి అనే బలపరుస్తున్నాయి. కేవలం ఋషి కవి ఎట్లా కాగలడనే సందేహం వస్తుంది. పూర్వకాలంలో వైదిక ఋషులే కవులు. ఉపనిషత్తులు, ఋక్కులు వారి కావ్యాలు. వారు ఋషులు కావటం వలన ఋషులే కవులను అభిప్రాయం బలపడింది. ఋషులు దివ్య దృష్టి కలవారు. వారు విచిత్ర భావ దర్శాంశాలను తెలిసికొని లోకోత్తర వర్ణనలు చేశారు. లోకోత్తర వర్ణనా నిపుణత్వం నవనవోన్మేష శాలినియైన ప్రతిభ చేతనే సాధ్యం. ప్రతిభ అందరికీ లభించేదికాదు. దేవతానుగ్రహ సంపాద్యం. దేవతానుగ్రహం సంపాదించటానికి తపస్సు, యోగము అవశ్యకమైనవి. ఇవి ఋషి కర్మలు. అందువలననే 'నానృషిః కురుతే కావ్యమ్' మొదలైన లోకోక్తులు ఏర్పడ్డాయి. తెలుగు లాక్షణికుడు అప్పకవి ఈ అభిప్రాయాన్నే చెప్పాడు.

'' ఇమ్మహిని మునులచే వెల
సెమ్మును కావ్యములు నానృషిః - కురుతేకా
వ్యమ్మను వచనార్థం బే
సమ్మతి కలి వేళ సుకవిజనులే మౌనుల్'' 1.

రోమన్లు కూడా కవిని ఋషిగానే భావించారు. వారి భాషలో కవిని (Vates) వాటిస్ అంటారు. అనగా Fore-seer, Prophet (ద్రష్ట) అని అర్థం. గ్రీకులు సైతం కవితాశక్తి, దైవదత్తమని భావించారు.[2]

వాల్మీకి క్రౌంచమిథున వియోగాన్ని చూడటానికి ముందు కేవలం ఋషి. అనగా ద్రష్ట. ' మానిషాద ప్రతి ష్ఠాంత్వం ' అనే శ్లోకం వెలువడిన తర్వాత ఆయన కవి అయ్యాడు. కవి శబ్దానికి వ్యుత్పత్తి, ' కవతే వాకురేణ కవిః ' అని .

కవికి వర్తమానమే కాక గతాన్ని, భవిష్యత్తును కూడా దర్శించే నేర్పుండాలి. త్రికాలవేదిత్వం ఋషులకు సహజం. కవిలో ఋషిత్వమున్నది. కనుక అతడికి భూత వర్తమాన భవిష్యత్తులను దర్శించగల ప్రజ్ఞాచక్షువు కావాలి. కవి దృష్టికి, సామాన్యుని దృష్టికి ఎంతో భేదముంటుంది. సామాన్యునికి ప్రకృతి యథాస్థితిలోనే కనిపిస్తుంది. కవికి అది అపూర్వ సౌందర్యంతో కనిపిస్తుంది. గాలిలో తేలిపోయే ఊహలకు కవి లేఖిని నామరూపాలను ఇస్తుంది.

అపారమైన కావ్యజగత్తుకు కవియే బ్రహ్మ అని ఆనందవర్ధనుని అభిప్రాయం. కవి తన ఇచ్ఛానుసారంగా లోకాన్ని మార్చగలడు. అతడు శృంగారి అయితే లోకాన్ని శృంగార మయంగా చేస్తాడు. వీతరాగుడైతే లోకాన్ని నీరసంగా ప్రకటిస్తాడు.

' అపారే కావ్య సంసారే కవి రేవ ప్రజాపతిః
యథాస్మైరోచతే విశ్వం తథేదం పరివర్తతే
శృంగారీచేత్కవిః కావ్యేజాతః రసమయాజగత్
స ఏవ వీతరాగశ్చేత్ నీరసం జాతమేవతత్ ' [3]

కవిని ఋషితో పోల్చినంత మాత్రాన అపరబ్రహ్మ అన్నంత మాత్రాన లోకానికి అతీతుడు కాడు. భావన ప్రపంచానికి బ్రహ్మ. నిత్యజీవితంలో కాదు. మానవుడుగా మహోన్నత స్థాయినందుకొన్న వ్యక్తియే మహాకవి కాగలడు. ఉత్తమ సంస్కారం గల హృదయమే ఉదాత్తభావన చేయగలుగుతుంది.

లలితకళలలో అగ్రపీఠం కవిత్వానిదే. గానం విన్నంత సేపు, నాట్యాన్ని చూచినంత సేపు మాత్రమే సామాజికుని యందు రసనిష్పత్తి కలుగుతుంది. పై వానిలో లేని స్థిరత్వం కవిత్వానికి ఉంది. చిత్ర, శిల్పాలలో శబ్దం లేదు. అర్థ వ్యక్తి లేదు. కవిత్వం అక్షర కళ. 'బ్రహ్మ' మక్షరమే. కవిత్వం వలన సామాజికునికి కలుగు ఆనందము బ్రహ్మానంద సబ్రహ్మచారి. అందుకే ఋషులు, వేదాంతులు సైతం నిగూఢ భావ బోధనకు కవిత్వాన్ని సాధనంగా వాడుతున్నారు. కవికి విషయ సాక్షాత్కారంతో పాటు వాగ్రూపసాక్షాత్కారం కూడా కావాలి. పద సాక్షాత్కారం కూడా కలుగకపోతే ఉత్తమ కవిత పుట్టదు.

'' నిజానికి కావ్యం ఈ లోకంలోనే, ఈ లోకంలో మాత్రమే ఉండే మనుష్యుల ద్వారానే మన అనుభవానికి అందివస్తున్నది. పైగా కావ్యం, లేదా కవిత్వం మనుష్యుల కోసమే కాబట్టి అది మానుషమవుతుంది. కాని తిక్కనగారు కవిత్వాన్ని దివ్యకళ అన్నారు. దివ్యమంటే 'అతిమానుష' మని తాత్పర్యం. మానుషత్వాన్ని అధిగమించిన దశకు సంబంధించింది. మామూలు మనిషి స్థాయి నుండి కవి ఎదిగి కవిత్వ రచన చేయాలి. ''[4]

## కావ్య హేతువులు - ప్రతిభాప్రాముఖ్యం

భగవంతుని సృష్టిలో మానవునికి గల విశిష్టత ఇతర జీవులకు లేని జ్ఞానం అతనికి కల్పటయే. జ్ఞానం అందరికీ ఉన్నా మానవులందరూ కవులు కాలేరు. కవితాకౌశలం అబ్బటానికి కొన్ని హేతువులు ఉండాలి. వీనినే సంస్కృత లాక్షణికులు కావ్యహేతువులని పేర్కొన్నారు.

మమ్మటుడు కావ్య ప్రకాశంలో కావ్యహేతువుల గురించి ఇలా చెప్పాడు.

" శక్తిర్నిపుణతా లోక శాస్త్ర కావ్యాద్య వేక్షణాత్
కావ్యజ్ఞ శిక్షయాభ్యాస ఇతి హేతుస్తదుద్భవే " [5]

శక్తి, శబ్దాన్ని ప్రతిభకు బదులుగా వాడాడు. ఇది సహజంగా వచ్చేది. లోకాన్ని, కావ్యాదులను పరిశీలించటం వలన కలిగే నైపుణ్యం, కావ్యతత్త్వం తెలిసిన పెద్దల శిక్షను పొంది తదనుగుణంగా అభ్యాసం చేయడం అనే మూడంశాలను కలిపి కావ్యహేతువు అని పేర్కొన్నాడు. 'ఇతిహేతుస్తదుద్భవే' అని ఏకవచనం వాడటం చేత ఈ మూడు వేరు వేరు హేతువులు కావని ఈ మూడిటి కలయిక వలన ఏర్పడిన గుణవిశేషమే కావ్యోత్పత్తికి హేతువని తెలుస్తున్నది.

మమ్మటుడు పేర్కొన్న శక్తిని అభినవగుప్తుడు ప్రతిభ అని పేర్కొన్నాడు. అపూర్వ వస్తు నిర్మాణక్షమమైన ప్రజ్ఞే ప్రతిభ అని చెప్పాడు. భామహుడు నవనవోన్మేష శాలినియైన ప్రజ్ఞే ప్రతిభ అని వ్యాఖ్యానించాడు. ఈ ప్రజ్ఞగల మానవుడు లోకోత్తర చమత్కార కారియైన కావ్యాన్ని సృష్టించగలడు. ఇది లేకపోతే ఇతర గుణాలు ఎన్ని

ఉన్నా ఉత్తమ కావ్యరచనాదక్షత కలుగదు. అందుచేతనే 'కావ్యంతు జాయతే జాతు కస్యచిత్ప్రతిభావత:' [6] అని భామహుడు చెప్పాడు. ఈ ప్రతిభ కావ్యహేతువులలో ఏకాదేశం.

కావ్యహేతువులలోని రెండవ భాగం నిపుణత తాము నివసించు లోకంలోని వ్యక్తులను, వస్తువులను, మత్తులను సూక్ష్మంగా పరిశీలించటం వలనా, శాస్త్రాలను శ్రద్ధగా పఠించటం వలనా మానవులకు కొంత నిపుణత లేదా జ్ఞానం కలుగుతుంది. దీనికి వ్యుత్పత్తి, లేక పాండిత్యం అని పేరు. ఈ సహజమైన ప్రతిభాశక్తికి వన్నె చేకూరుస్తుంది. ఇది కలవారే విద్వాంసులు. మానవుడు ఎంత ధనసంపన్నుడైనప్పటికీ విద్యాభ్యాసం లేకపోతే పండితుడు కానట్లే, ఎంత ప్రజ్ఞావంతుడైనా పాండిత్యం లేకపోతే ఉత్తమ కావ్య నిర్మాణ దక్షుడు కాలేడు.

భారతీయాలంకారికులందరూ వ్యుత్పత్తి శబ్దం వాడినా వాడకపోయినా ఏది కవికి కావలసిన సామగ్రి అనుకున్నారో అదంతా చెప్పారు. భామహుడు భామహాలంకారంలో '' శబ్దం, ఛందస్సు, అభిదాది గ్రివిధ శబ్దశక్తులు, లోకం, రాజ్యతంత్రం, చతుష్షష్టి కళలు కావ్యవేత్తల చేత అవలోడన చేయబడాలి '' అన్నాడు. [7] భరతుడు కూడా 'సర్వశాస్త్రార్థ సంపన్నం సర్వశిల్ప ప్రవర్తకం కర్మభావాన్వయాపేక్ష్యో నాట్య వేదోమయా కృత:' [8] ఇత్యాది వాక్యాల్లో వ్యంజన చేత సర్వశాస్త్రార్థ సంపన్నత, సర్వశిల్ప వేతృత, లోకమత, విశేషజ్ఞత ఇత్యాదులన్నా కవికి కావలసిన సామగ్రి అని చెప్పినట్లున్నది. మమ్మటుడు తన కావ్యప్రకాశంలో వ్యుత్పత్తిని గురించి చెబుతూ కారికకు వృత్తి ఈ విధంగా రాసాడు. '' లోకస్య స్థావర జంగమాత్మక లోక వృత్తస్య శాస్త్రాణాం ఛందో వ్యాకరణాభిధాన కోశకలాచతుర్వర్గ గజతురగఖడ్గాది లక్షణ గ్రంథానాం కావ్యానాంచ మహాకవి సంబంధినాం. ఆదిగ్రహణాత్ ఇతి హాసాదీనాంచ విమర్శనాత్ వ్యుత్పత్తి:'' [9] అంటే కవి సర్వజ్ఞుడు కావాలి.

పద్మం పుష్పవిశేషంగా మాత్రమే సామాన్యునికి కనిపిస్తుంది. కాని ప్రతిభ గల కవి అయినవాడు ఆ పద్మాన్ని చూచి,

'' ప్రత్యూష పవనాల పద్మిని పులకించి
చిందెను చిన్నారి చిలిపినవ్వు '' [14].

అని అభివర్ణించవచ్చును. భౌతిక నేత్రానికి అందని సౌందర్యం కవి ప్రజ్ఞా నేత్రానికి కనిపిస్తుందన్న మాట.

...

రాజశేఖరుడు ప్రతిభకు వ్యుత్పత్తి కన్నా ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఎవరిలో ప్రతిభలేదో వాడు ప్రత్యక్షంగా చూస్తున్న వస్తువుల్ని కూడా చూడలేడు. ప్రతిభా సమన్వితుడైన వ్యక్తి అగోచరమైన వస్తువుల్ని కూడా ప్రత్యక్షం చేసుకోగలుగుతాడు. ప్రతిభను గురించి చేసిన ఈ రకమైన వివేచన 'ఇమాజినేషన్'ని బాగాపోలి ఉంది. ఇమాజినేషన్ అంటే కూడ అదృశ్య, అగోచరవస్తువులను ప్రత్యక్షీకరించే శక్తి. కావ్యాలలో వర్ణించబడిన కల్పవృక్షం, రాజహంస, నందనవనం, స్వర్గవర్ణన మొదలైనవన్నీ 'ఇమాజినేషన్'కి ఉదాహరణలే.

ప్రతిభ వలన కవి ఎటువంటి విషయాలనైనా సుందరంగా వర్ణిస్తాడు. అచేతన వస్తువులకు ప్రతిభా వంతుడు చైతన్యాన్ని ఇస్తాడు. ఇదే విషయాన్ని ధనంజయుడు దశరూపకంలో చెప్పాడు.

"రమ్యం జుగుప్సిత ముదార మథాపినీచ
ముగ్రం ప్రసాది గహనం వికృతం చవస్తు,
యద్వా ప్య వస్తు కవి భావుక భావ్య మానం
తన్నాస్తి, యన్న రసభావముపైతి లోకే"[13]

రమ్యమైనది అయినా సరే, రోతగొలిపేది అయినా, ఉత్తమమైనా, అధమమైనా, భయంకరమైనా, ప్రసన్నమైనదైనా, గంభీరంగా ఉన్నది అయినా, వికృతంగా ఉన్నది అయినా, వస్తువైనా, అవస్తువైనా లోకంలో కవిచే భావ్యమానమై రసానుభవాన్ని కల్గింపనిది లేదు. అనగా కవి ప్రతిభవే ఎటువంటి వస్తువులనైనా రసమయం చేస్తాడు.

ఇతర అలంకారికులందరూ ఈ విధంగానే చెప్పారు.

కావ్యహేతువు సంబంధి మూడవ భాగము - కావ్యజ్ఞులైన పెద్దల శిక్షను పొంది తదనుసారంగా అభ్యాసం చేయటం. కావ్యజ్ఞులైన పెద్దల శిక్షను పొందటం ఒక విధంగా వ్యుత్పత్తిలోని భాగమే. ప్రతిభాపాండిత్యాలు ఎంత అధికంగా ఉన్నా అభ్యాసం లేకపోతే మానవుడు కావ్యాన్ని రచింపలేడు. ఒకవేళ రచించినా అభ్యాస హీనతచేత అతనికి సుందరమైన శైలి అలవడదు. అనగననగ రాగమతిశయిల్లునట్లు, వ్రాయగా వ్రాయగా అక్షరాల క్రమం సుందరమగునట్లు అభ్యాసం చేయగా చేయగా ధారాళమైన కవిత్వ మలవడుతుంది. అందువలననే కావ్యహేతువులలో అభ్యాసానికి కూడా ఉచితమైన స్థానం ఏర్పడింది.

ప్రతిభా వ్యుత్పత్త్యభ్యాసాల కలయికయే కావ్యహేతువు. రూపసంపల్లావణ్యాల వలె ప్రతిభా వ్యుత్పత్త్యన్యోన్య సంబంధం కలిగి ఉంటాయి. పై మూడు గుణాలు సమానభాగాలుగా కలవారే మహాకవులు కాగలరు.

దండి కవితకు కారణాలుగా 'పుట్టుకతో వచ్చిన ప్రతిభ (శక్తి), గొప్ప పాండిత్యం, ఎల్లప్పుడూ పట్టు విడవని అభ్యాసాలను' పేర్కొన్నాడు.[10] వామనుడు 'కవిత్వానికి ప్రతిభే కారణం' అని చెప్పాడు.[11] భామహుడు, రాజశేఖరుడు, జగన్నాథుడు మొదలగు వారందరు కావ్య హేతువుగా ప్రతిభనే పేర్కొన్నారు.

ప్రతిభా ప్రాముఖ్యం :- కావ్యహేతువులుగా ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలని పేర్కొనినా ప్రతిభకు అధిక ప్రాముఖ్యాన్ని అలంకారకులందరూ ఇస్తూవచ్చారు.

ప్రతిభ వలననే కవి ఉత్తమమైన కావ్యరచన చేయగలుగుతున్నాడు. ప్రతిభే కవికి ముఖ్య సామగ్రి. ఈ ప్రతిభనే ఆధునికులు భావనాశక్తి అని, ఆంగ్లంలో 'Power of Imagination' అని వ్యవహరిస్తున్నారు. ప్రతిభ, శక్తి, ప్రతిభానము అనే పదాలను ఆలంకారికులు పర్యాయ పదాలుగా వ్యవహరిస్తున్నారు. ప్రతిభ సర్వజీవరాసుల్లోనూ ఉన్న చైతన్యం. పువ్వులు పూచేశక్తి చెట్లులో ఉన్నట్లు, ప్రతిభ అనేది మనిషిలో ఉండే వస్తువు. నీలగిరిలో పెద్దసైజు గులాబీలు పూస్తాయి. అవే మొక్కలు హైదరాబాదులో వేస్తే చిన్న సైజు గులాబీలు పూస్తాయి. కాని వాటికి అనుగుణమైన కృత్రిమశీతోష్ణ పరిస్థితులను కల్పించి ఎరువులు వగైరాలు వేస్తే ఫలితం ఇక్కడా సాధించవచ్చు. అంటే ఫలితం దైవాధీనం కాదన్న మాట. కృషి చేత ఫలితం సిద్ధించింది. ఫలోత్పాదుల విషయంలో వ్యవసాయం అంటారు. కవిత్వం విషయంలో 'తపస్సు' అన్నారు. లేక సమాధియోగం' అన్నారు. ప్రతిభ అందరిలో ఉన్నవస్తువే అయినా తపస్సుచేతనే ప్రతీయమానం అవుతుంది. ప్రబుద్ధం అవుతుంది.

ప్రతిభావ్యుత్పత్తులలో ప్రతిభేగరీయసి అన్న ఆలంకారికులే అధికులు. వ్యుత్పత్తి లోపం చేత కలిగే దోషం ప్రతిభచే కప్పివేయబడుతుంది. ప్రతిభాలోపం చేత కలిగేది వెంటనే బయటపడుతుంది. ప్రతిభాగుణ సంపద చేతనే పరిచిత పూర్వాలైన వస్తువులైనా కావ్యంలో నిత్యనూతనంగా గోచరిస్తూ ఉంటాయి. వ్యుత్పత్తి కంటే ప్రతిభ, వ్యుత్పత్త్యభ్యాస జనితమైన ప్రతిభ కంటే దేవతావర ప్రసాద లబ్ధమైన ప్రతిభయు శ్రేష్ఠలని ఆనందవర్ధనుడు అభిప్రాయపడ్డాడు.[12]

## జ్ఞాపికలు


1. కాకునూరి అప్పకవి, అప్పకవీయము, వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు, 1934, పుట. 25.

2. సి. నారాయణరెడ్డి, ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు ప్రయోగములు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాదు, 1981, పుట. 49.

3. రామరాజ భూషణుడు, కావ్యాలంకార సంగ్రహము వివరణ : సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి, ఎం. శేషాచలం అండ్ కంపెనీ, సికింద్రాబాద్, 1987, పుట. 90.

4. కోవెల సంపత్కుమారాచార్య, కావ్యం - కవిస్వామ్యం, శ్రీలేఖ సాహితి, వరంగల్లు, 1993, పుట. 154.

5. మమ్మటుడు, కావ్య ప్రకాశం, వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు, సంస్కృత భారతి ప్రచార సమితి, హైదరాబాదు, 1995, పుట. 6.

6. భామహుడు, కావ్యాలంకారః , వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు, నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు, పుట. 3.

7. పైదే, పుట. 4.

8. భరతుడు, నాట్యశాస్త్రము, అను : పోణంగి శ్రీరామ అప్పారావు, అజంతా ప్రింటర్స్, సికింద్రాబాదు, పుట. 5.

9. మమ్మటుడు, కావ్యప్రకాశం, పుట. 7.

10. ''నైసర్గికీ చ ప్రతిభా శ్రుతంచ బహు నిర్మలమ్
అమందశ్చాభియోగోస్యాః కారణం కావ్యసంపదః ''
దండి, కావ్యాదర్శః, అను. పుల్లెల శ్రీరామచంద్రుడు, సాహిత్య అకాడమి, ఆంధ్రప్రదేశ్, 1981, పుట. 48.

11. ' కవిత్వబీజమ్ ప్రతిభానమ్'
వామనుడు, కావ్యాలంకార సూత్రాణి, అను. వేదాల తిరువేంగళాచార్యులు, గుంటూరు, 1955, పుట. 16.

12. ఆనందవర్ధనుడు, ధ్వన్యాలోకము, పుట. 354.

13. రామరాజ భూషణుడు, కావ్యాలంకార సంగ్రహము, పుట. 126.

14. నండూరు కృష్ణమాచార్య, కావ్యాలోకము, తెలుగు అకాడమి, హైదరాబాదు, 1953, పుట.

...

# భారతీయ అలంకారశాస్త్రాలలో ప్రతిభను గూర్చిన పర్యాలోచన

## భరతుడు క్రీ.పూ 100 క్రీ.శ. 300

భారతీయాలంకారికులలో భరతునికి విశిష్టమైన స్థానం ఉంది. భరతుని నాట్యశాస్త్రం సాహిత్యశాస్త్రంలో దొరకు ప్రథమ గ్రంథం. భరతముని ప్రణీతమైన నాట్యశాస్త్రానికి 'నాట్యవేద' మను నామాంతరం ఉంది. అయితే నాట్యశాస్త్రాన్ని చతుర్ముఖుడు దేవతల ప్రార్థననంగీకరించి చతుర్వేదములను స్మరించి 'పాఠ్యాభినయ సంగీతరసములను' వాని నుండి గ్రహించి ధర్మకామార్థ మోక్షదమైన నాట్యవేదాన్ని రచించి [illegible] భరతమునికి ఇచ్చాడని నాట్యోత్పత్తిని గురించిన ప్రాచీన విశ్వాసం.[1] భరతముని ప్రణీతమైన నాట్యశాస్త్రం నాట్య, నృత్త, నృత్య త్రివిధాత్మక నాట్యకళకే కాక కావ్య సంగీత శాస్త్రాలకు కూడా ప్రాతిపదికమైన వేదం. భరతుడు నాట్యశాస్త్రంలో ప్రతీత అన్న పదాన్ని వాడలేదు. 'అనుకరణము' అన్న పదాన్ని ఉపయోగించాడు. సర్వశాస్త్రాలకు, సర్వశిల్పాలకు, వివిధములైన కర్మలన్నీ నాట్యంలో ఉన్నాయి. ఈ విధంగా నాట్యం సప్త ద్వీపానుకరణ మౌతోంది. 'అనుకరణ' అన్న పదానికి యథాతథంగా ప్రదర్శించటం అను అర్థాన్ని చెప్పరాదు. వేదాలనుండి, విద్యల నుండి, ఇతిహాసాల నుండి, ఆఖ్యానాలను గ్రహించి వినోదజనకాలగునట్లు, కూర్చుటయే నాట్యం.

అనుకరించటం, అనుకృతి, అనుకరణం అనే పదాలు భరతుని నాట్యశాస్త్రంలో నాట్యపరంగా వాడబడ్డాయి. అనుకరణం అంటే లోకవృత్తాలను ఉన్నది ఉన్నట్లు, వర్ణించటం కాదు. లోకంలోని సంఘటనలే నాట్యంలో కూడా కనబడతాయి. కాని ఆ సుఖదుఃఖాది సంఘటనలు చతుర్విధాభినయంతో కూడినప్పుడు నాట్యమనబడుతుంది. లోకంలో దుఃఖపూరితాలైన ఘటనలను చూచి మనం కూడా దుఃఖిస్తాం. కాని ఆ దుఃఖపూరితాలైన ఘట్టాలు కావ్యంలో వర్ణింపబడినప్పుడు లేదా వాటిని చదివినప్పుడు

నాట్యంలో ప్రదర్శించినప్పుడు చూచినా ఆనందిస్తాం. అంటే నాట్యం లోకానికి యథాతథమైన అనుకరణం కాదని తెలుస్తోంది. భరతుడు నాట్యపరంగా చెప్పిన విషయాలను కావ్య పరంగా అన్వయించుకోవచ్చు. కావ్యంలో లోకవృత్తంతోపాటు కవి ప్రతిభ, కల్పనలకు కూడా స్థానం ఉంటుంది. ఏ కళలో కూడా సంపూర్ణమైన అనుకరణ సాధ్యం కాదు. నూరు అడుగుల ఎత్తుగల చెట్టును చిత్రంలో అనుకరించాలంటే నూరు అడుగుల ఎత్తుగల చిత్రాన్ని చిత్రించాలి కద ! ఆ పనిని ఎవరూ చేయలేరు. ఆ విధంగా చిత్రించకపోతే అది సంపూర్ణమైన అనుకరణంగా భావింపబడదు. ఈ విధంగానే ఏ వ్యక్తిని గాని, వస్తువును గాని, స్థలాన్ని గాని ఉన్నది ఉన్నట్లుగా ఏ మాత్రం మార్పులేకుండా చిత్రించలేము. శిల్పంలో రూపింప సాధ్యపడదు. కనుక అనుకరణ అని అన్న దాంతో అనుకరణ కానిది సైతం కొంత ఉందని అర్థమౌతోంది. భరతుడు కావ్య హేతువులు అన్న పదం ప్రయోగించనప్పటికీ కావ్యం దేవతావరప్రసాదం వల్లనే ఏర్పడుతుందని, లోకవృత్తం అనగా వ్యుత్పత్తిని కూడా పేర్కొన్నాడు. ప్రతిభ, వ్యుత్పత్తులను కావ్య హేతువులుగా భరతుడు పేర్కొన్నాడు.

భామహుడు క్రీ.శ. 500 - 700 :-

భరతుని తర్వాత భారతీయాలంకారికులలో ప్రతిభ గురించి చర్చించిన వాడు భామహుడు. భామహుని ప్రకారం ప్రతిభ చేతనే కావ్యోత్పత్తి జరుగుతుంది. అది లేనప్పుడు గురువు ఉపదేశించినా కావ్యాధ్యయనం కూడా చేయలేడు. జడబుద్ధి కలవారు కూడా గురూపదేశము వలన శాస్త్రాభ్యాసం చేయటానికి సమర్థులు కావచ్చు. కాని కావ్యం మాత్రం ప్రతిభావంతుడగు ఎవనికో ఎప్పుడో ఆవిర్భవిస్తుంది.[2] భామహుడు

కావ్యసృష్టికి ప్రతిభను ఒక్కదానినే హేతువుగా భావిస్తూ, దాని స్వరూపాన్ని తెలిపాడు. కావ్యపరంగా మొట్ట మొదట ప్రతిభను ఇతనే వాడాడు. భామహుడు ప్రతిభతో పాటు 'ప్రజ్ఞ' అనే పదాన్ని కూడా వాడాడు.

'ప్రజ్ఞా నవనవోన్మేషశాలిన ప్రతిభామతా
తదను ప్రాణనాజ్జీవ ద్వర్ణనా నిపుణః కవిః' 3.

క్షణ క్షణాన్ని కొంగొత్త మెరుగులు చిమ్మే ప్రజ్ఞే (బుద్ధి వైభవం) ప్రతిభ. అదే కవిత్వానికి కారణం అని చెప్పాడు. జరిగిపోయిన విషయాలను గూర్చిన జ్ఞానం 'స్మృతి', రాబోవు విషయాల జ్ఞానం 'మతి', తాత్కాలిక విషయాల జ్ఞానం 'బుద్ధి' ఈ మూడు కాలాలకు సంబంధించిన విషయ జ్ఞానం ప్రజ్ఞ. నవనవోన్మేషముతో ప్రకాశించు ప్రజ్ఞయే ప్రతిభ. శాస్త్రమూ, కావ్యమూ అని సరస్వతీ దేవి మార్గాలు రెండు. వీటిలో మొదటిది (శాస్త్రం) ప్రజ్ఞ వల్ల పుడుతుంది. రెండవది (కావ్యం) ప్రతిభ వల్ల పుడుతుంది. శక్తి అనే నామాంతరం గల ప్రతిభను చాలా మంది ఆలంకారికులు ఈ విధంగానే నిరూపించారు. ప్రతిభ వస్తువును నూతనంగా భాసిల్లేటట్లు చేస్తుంది. అటువంటి నైపుణ్యం కలవాడే కవి. అంతేకాక ''శబ్దం, ఛందస్సు, అభిధాది త్రివిధ శబ్ద శక్తులు, లోకము, రాజ్యతంత్రం, చతుష్షష్టి కళలు అన్నీ కావాలని కూడా కావ్యవేత్తలు చూడాలి'' అన్నాడు.[4] ఇదంతా అభ్యాసం కిందకే వస్తుంది. భామహుడు కావ్యహేతువులుగా వ్యుత్పత్తి, అభ్యాసం అను పదాలను వాడకపోయినా వాటి గురించి కూడా చెప్పాడు. భామహుని ప్రకారం కావ్యోత్పత్తికి ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలు అవసరం.

## దండి క్రీ.శ. 500 - 700 :-

భామహుని తర్వాత దండి ప్రతిభను గురించి మాట్లాడాడు. కావ్యానికి ప్రతిభతో పాటు పాండిత్యం, అభ్యాసం కూడా అవసరమని చెప్పాడు. అంతేకాక సమాధి పద్ధతిని ప్రతిపాదించాడు. సమాధి గురించి ముందుగా దండే చెప్పాడు. దండి ప్రతిభ అనే శబ్దాన్ని వాడాడు. శక్తి శబ్దాన్ని వాడలేదు. '' కాని వీరందరి కన్నా ముందు అగ్ని పురాణం శక్తి అనే శబ్దాన్ని వాడి అది సుదుర్లభం అన్నది. 'నరత్వం దుర్లభం లోకే విద్యా తత్ర సుదుర్లభా, కవిత్వం దుర్లభం తత్రశక్తి స్తత్ర దుర్లభా ' అనడం చేత అతి కష్ట సాధ్యమనుదే కాని అలభ్యం అనలేదు. తపస్సు, సమాధి పద్ధతుల చేత కవిత్వ హేతువులైన శక్తి సాధ్యమనే సూచిస్తోంది. దండి వాల్మీకి వ్యాసాది కవుల రచనోపక్రమణ వేళాదశను గురించి వివేచన చేసే తన సమాధి పద్ధతిని ప్రతిపాదించి ఉంటాడు. ఒక వైపు ప్రత్యక్షంగా వ్యాస వాల్మీకాది కవి పరంపర. మరోవైపు తత్పూర్వమే సిద్ధంగా ఉన్న శ్రుతి వచన ప్రమాణం సమాధి పద్ధతి సిద్ధాంతాన్ని సూచింపచేసి ఉండవచ్చు.'' 5.
దండి చెప్పిన ప్రతిభ కవికి సహజంగానే జన్మతః వచ్చేది. అయితే సహజమైన ప్రతిభ లేకపోయినా నిరంతరాభ్యాసాదులచే కావ్యరచనా శక్తి లభిస్తుందని కూడా చెప్పాడు.

'' నైసర్గికీచ ప్రతిభా శ్రుతంచ బహునిర్మలమ్
అమందశ్చాభియోగోస్యాః కారణం కావ్య సంపదః '' 6.

నైసర్గికీచ ప్రతిభా అనడం వల్ల, ప్రతిభ అనేది పుట్టుకతో వచ్చేది అని తెలుస్తోంది. కావ్యసృష్టి కేవలం ప్రతిభ చేతనే సంపూర్ణంగా కలుగదు. ప్రతిభతో సమానంగా అభ్యాస శాస్త్ర జ్ఞానాలను కూడా కావ్య హేతువులుగా దండి పేర్కొన్నాడు.

వామనుడు క్రీ.శ. 750 :-

కావ్య హేతువులను గురించి వామనుడు కూడా చెప్పాడు. కవిత్వానికి ప్రతిభ కావాలి. అది పూర్వ జన్మ సుకృతం వల్ల, జన్మాంతరం నుండి వస్తుంది అని చెప్పాడు. ' కవిత్వస్య బీజం కవిత్వ బీజమ్ జన్మాన్తరాగత సంస్కార విశేషః కశ్చిత్ యస్మాద్వినా కావ్యం న నిష్పద్యతే నిష్పన్నం వా హాస్యాయతనం స్యాత్ ' 7. పుట్టుకతో వచ్చిన ఒకానొక సంస్కార విశేషమే ప్రతిభ. అదే కావ్య హేతువుగా వామనుడు పేర్కొన్నాడు.

రుద్రటుడు క్రీ.శ. 825 - 875 :-

రుద్రటుడు ప్రతిభను గురించి కొంత విస్తృతమైన చర్చ చేశాడు. ప్రతిభను కావ్య హేతువుగా చెబుతూ దాని రెండు విధాలుగా విభజించాడు. అవి సహజం, ఉత్పాద్యం. సహజమనగా పుట్టుకతో వచ్చేది. ఉత్పాద్యమనగా అభ్యాసం వల్ల ఏర్పడేది.

'' ప్రతిభేత్య పర్యైరుదితా సహజోత్పాద్యా చ సాద్విధా భవతి
పుంసా సహజాతత్వాదన యోస్తు జ్యాయసీ సహజా
స్వరయసి సంస్కారే పరంపరం మృగయతే యతోహేయం
ఉత్పాద్యేతు కథంచిత్ వ్యుత్పత్త్యా జన్యతే పరమా '' 8.

రుద్రటుడు ప్రతిభతో పాటు వ్యుత్పత్తి, అభ్యాసాలకు కూడా తగిన ప్రాధాన్యాన్ని ఇచ్చాడు.

ఆనందవర్ధనుడు క్రీ.శ. 860 -890 :-

ఆనందవర్ధనుని అభిప్రాయం ప్రకారం అపారమైన కావ్య ప్రపంచానికి

కవే బ్రహ్మ. అనగా సృష్టి కర్త. అతడు తన ఇష్టాను సారంగా లోకాన్ని మార్చగలడు. లోకాన్ని తన ప్రతిభతో శృంగారమయంగాను, నీరసంగాను సృష్టించగల సమర్థుడు. అచేతన వస్తువులను, చేతనవస్తువులుగాను, చేతనవస్తువులను అచేతన వస్తువులుగాను వ్యవహరింపగలడు. ప్రతిభావంతుడే కదా ! లోకాన్ని రసమయంగా కాని నీరసంగా కాని చేయగలవాడు. కనుక ఆనందవర్ధనుని అభిప్రాయం ప్రకారం కావ్య హేతువు ప్రతిభే.

" అపారే కావ్య సంసారే కవిరేవ ప్రజాపతిః
యథా స్మైరోచతే విశ్వం తథేదం పరివర్తతే
శృంగారీ చేత్కవిః కావ్యే జాతం రసమయం జగత్
సఏవ వీతరాగశ్చేత్ నీరసం జాతమేవ తత్
భావానచేతనానపి చేతన వచ్చేతనా న్యచేతనవత్
వ్యవహారయతి యథేష్టం సుకవిః కావ్యే స్వతంత్రతయా ".9.

ప్రతిభా గుణ సంపదచేతనే పరిచిత పూరాతనమైన వస్తువులైనా కావ్యంలో నిత్య నూతనంగా గోచరిస్తూ, ఉంటాయి. వ్యుత్పత్తి, కంటే ప్రతిభ, వ్యుత్పత్త్యభ్యాస జనితమైన ప్రతిభ కంటే దేవతావర ప్రసాదలబ్ధమైన ప్రతిభ శ్రేష్ఠమని ఆనందవర్ధనుడు అభిప్రాయపడ్డాడు.

<u>రాజశేఖరుడు క్రీ.శ. 900 -925 :-</u>

ప్రతిభను గురించి చర్చ చేసిన ఆలంకారికులలో రాజశేఖరుడు ఎన్నదగిన వాడు. ప్రతిభా, శక్తి ఒకటే అని చాల మంది అభిప్రాయం. అయితే రాజశేఖరుడు

మాత్రం ఈ రెండూ వేరనీ, శక్తి ప్రతిభకు మూలం అనీ, ప్రతిభకే కాదు వ్యుత్పత్తికి కూడా ఇది మూలం అనీ అన్నాడు.

> '' విప్రసృతిశ్చ సా (శక్తిః) ప్రతిభావ్యుత్పత్తిభ్యామ్
> శక్తి కర్తృకేహి ప్రతిభావ్యుత్పత్తి కర్మణీ ''[10]

కవితకు కారణం ప్రతిభ అని చెప్పి దానిని గురించి చక్కగా వివరించాడు. ప్రతిభ రెండు రకాలు. అవి కారయిత్రి, భావయిత్రి. కవికి సంబంధించినది కారయిత్రి. అదే కవితను అల్లించే శక్తి.[11] 'భావయిత్రి సహృదయునికి సంబంధించినది. కవికి గల మనోనేత్రం భావయిత్రి. ఈ భావయిత్రీ శక్తి, పాఠకుణ్ణి కావ్యంలో నిబద్ధమైన రసం వైపుకి తీసుకొని వెళ్తుంది.[12]

రాజశేఖరుడు కారయిత్రీ శక్తిని మూడు రకాలుగా చెప్పాడు. అవి సహజ, ఆహార్య, ఔపదేశికి. పూర్వ జన్మల సంస్కారంచేత కలిగేది సహజం. శాస్త్ర కావ్య అభ్యాసాల చేత కలిగే ప్రతిభ ఆహార్యం. మంత్ర తంత్రాద్యుపదేశముల వలన కలిగిన ప్రతిభ ఔపదేశికి.[13] ఈ మూడు రకాలైన ప్రతిభ కలిగిన కవులు కూడా మూడు రకాలుగా ఉంటారు. రాజశేఖరుడు బుద్ధిని గురించి కూడా చెప్పాడు. కవులకి ఉండవలసిన బుద్ధి మూడు విధాలని అవి స్మృతి, మతి, ప్రజ్ఞలని చెప్పాడు. జరిగిన దానిని గుర్తు చేయగలది స్మృతి, జరుగుతున్న దానిని గురించి ఆలోచించగలది మతి, జరగబోయేదాన్ని గురించి తెలుసుకునేది ప్రజ్ఞ. ఈ మూడు కూడ కవులకు అవసరమని చెప్పాడు.

రాజశేఖరుడు ప్రతిభకు వ్యుత్పత్తి కన్నా ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. ఎవడిలో ప్రతిభ లేదో వాడు ప్రత్యక్షంగా చూస్తున్న వస్తువులను కూడా చూడలేడు. ప్రతిభా సమన్వితుడైన వ్యక్తి అగోచరమైన వస్తువులను కూడా ప్రత్యక్షం చేసికోగలుగుతాడు. ఈ విధంగా రాజశేఖరుడు ప్రతిభ గురించి పూర్వుల కన్నా ఘనంగా, సమగ్రంగా వివేచించాడు.

<u>ధనుంజయుడు క్రీ.శ. 974 -996 :-</u>

ధనంజయుడు కావ్యహేతువుగా ప్రతిభనే స్వీకరించాడు. కవికి గల ప్రతిభాశక్తి వలననే సుందవస్తువులను అసుందరంగాను, రోతగొలుపు వస్తువులకు కావ్య గౌరవాన్ని ఇవ్వటం జరుగుతుంది. ప్రతిభ అనేది కవికి గల ప్రత్యేక శక్తి. ఈ శక్తి వలననే కవి సామాన్య మానవుని కన్న భిన్నంగా ఆలోచించగలడు. ప్రతిభావంతుడయిన కవి ఏ వస్తువును గ్రహించినా దానిని సుందరంగా చేయగలడు. ప్రతిభా మహత్వమును బట్టి కావ్య గౌరవ మేర్పడుతుంది.

<u>కుంతకుడు క్రీ.శ. 950 -1000 :-</u>

కుంతకుడు కావ్య రచనకు హేతువుగా ప్రతిభను పేర్కొన్నాడు. ఈ ప్రతిభ పూర్వజన్మ సుకృతం వల్ల లభించేది అని వివేచించాడు. 'ప్రాక్తనాద్యతన సంస్కార పరిపాక ప్రౌఢా ప్రతిభా కాచిదేవ కవిశక్తిః'[14] కవి ప్రతిభలో ఒక విశిష్ట రూపంలో స్ఫురించిన విషయాలను అదే విశిష్ట రూపంలో ప్రతిపాదింప సమర్థములగు శబ్దాల ద్వారా బోధిస్తేనే చమత్కారం కలిగిన కావ్యం అవుతుందని చెప్పాడు.[15]

## అభినవ గుప్తుడు క్రీ.శ. 980 -1020 :-

అభినవగుప్తుడు ప్రతిభను 'అపూర్వ వస్తు నిర్మాణ క్షమా ప్రజ్ఞా'[16] అని సూత్రీకరించి వివేచించాడు. అపూర్వ వస్తువులను నిర్మించుటకు ప్రతిభ అవసరం అని 'కవనీయం కావ్యం' వర్ణింపదగినది కావ్యం అన్నాడు. వర్ణింపదగినది అంటే ఉన్నది ఉన్నట్లుగా కాక కవి ప్రజ్ఞ చేత వర్ణించాలి. ఈ వర్ణన చేయగలవాడు కవి. ఇతని కర్మ కావ్యము. ఈ వర్ణన ప్రతిభాలభ్యము. ప్రతిభ దేవతానుగ్రహ సంపాద్యం. దేవతానుగ్రహం తపస్సంపాద్యం. తపస్సు ఋషి కర్మ. కనుక కవి అయినవాడు మామూలు మనిషిస్థాయి నుండి ఎదిగి ఋషిగా దర్శించి ప్రతిభతో కావ్య నిర్మాణాన్ని చేయాలి. అభినవగుప్తుని దృష్టిలో కావ్య నిర్మాణ హేతువు ప్రతిభ.

## మహిమభట్టు క్రీ.శ. 1020 - 1100 :-

ప్రతిభ మీద గొప్ప వివేచన చేసిన తాత్త్వికుడు మహిమభట్టు. కవుల ప్రజ్ఞే ప్రతిభ. ఏ రూపం విశిష్టమయి ప్రత్యక్ష విషయం అవుతుందో అదే ప్రతిభ వల్ల పుట్టిన సత్కవి వాక్కులకు గోచరమవుతుందని చెప్పాడు.

'విశిష్టయస్య యద్రూపం తత్ప్రత్యక్షస్య గోచరః
స ఏవ సత్కవి గిరాం గోచరః ప్రతిభాభువాం'' [17]

మహిమభట్టు ప్రతిభను ఒక తత్త్వంగా చెప్పాడు. ప్రతిభ అనేది భగవంతుని యొక్క మూడవకన్ను లాంటిది. ఈ కన్ను (జ్ఞాననేత్రం) కాలత్రయభావాలను (వస్తువులను) సాక్షాత్కరించుకో కలుగుతుంది. ప్రతిభవల్లే కవికి రూపం ప్రత్యక్షం అవుతుంది.

అంతేకాక విశిష్టం అవుతుంది. అంటే వస్తువు విశిష్టం అయి అది కవి వాక్కుల ద్వారా పునః పాఠకులకు ప్రత్యక్షం అవుతుంది. కవి రసానికి అనుగుణమైన శబ్దార్థాలను గూర్చి ఆలోచిస్తూ, చిత్తాన్ని స్థిరంగా నిలిపినపుడు ఒక క్షణం పాటు ఆత్మ చైతన్య స్ఫురణ కలుగుతుంది. అదే ప్రజ్ఞ. దానినే భగవంతుని మూడవ నేత్రం అంటారు. అప్పుడా కవి మూడు లోకాలలోనూ ఉన్న పదార్థాలను చూడగలుగుతాడు. అని మహిమభట్టు ప్రజ్ఞకు ఒక విధమైన నూతన వ్యాఖ్య చేశాడు. మహిమభట్టు ఆలోచనల ప్రకారం కావ్యహేతువు ప్రతిభే. అది సహజమైనది. అనగా దేవతావర ప్రసాదం లేదా పూర్వ జన్మ సుకృతం. ఈ ప్రతిభవల్లనే గొప్ప కావ్యం పుడుతుందని చెప్పాడు.

## మమ్మటుడు క్రీ.శ. 1050 - 1100 :-

మమ్మటుడు కావ్య హేతువులైన ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలకు సముచితమైన స్థానం ఇచ్చాడు. ఈ మూడింటిని వేరు వేరుగా కాక ఒకటిగానే పేర్కొన్నాడు.

'' శక్తిర్నిపుణతా లోకశాస్త్ర కావ్యాద్య వేక్షణాత్
కావ్యజ్ఞ శిక్షయాభ్యాస ఇతి హేతు స్తదుద్భవే '' [18]

కవిత్వానికి బీజం వంటిది. రచయితతో ఉండే సహజమైన ఒకానొక విధమైన సంస్కారానికి శక్తి అని పేరు. దీనికి 'ప్రతిభ' అని నామాంతరం. ఆ శక్తి లేకపోతే మిగిలినవి ఏవి ఉన్నా కావ్యం నడవదు. ఏదో విధంగా రచించినా అది ఉపహాసాస్పదంగా ఉంటుంది. కావ్యహేతువులలో 'శక్తి' చాలా ప్రధానమైనది. లోకం అనగా స్థావర జంగమాత్మకమైన లోకానికి సంబంధించిన వ్యవహారం. దాన్ని పరిశీలించాలి. ఛందఃశాస్త్రం, వ్యాకరణం,

నిఘంటువులు, ధర్మార్థ కామమోక్షాలనూ గజ తురగ ఖడ్గాదుల లక్షణాలను ప్రతిపాదించే గ్రంథాలు - ఇవి శాస్త్రాలు. ఈ శాస్త్రాలలో మంచి ప్రవేశం సంపాదించాలి. ఇతరులు రచించిన ఉత్తమ కావ్యాలు చదవాలి. ఈ విధంగా లోక వ్యవహార జ్ఞానం శాస్త్ర జ్ఞానం కావ్య పఠనాదుల వలన వ్యుత్పత్తి కలుగుతుంది. కావ్యాన్ని రచించే నైపుణ్యం గలవారు, కావ్యాలను విమర్శించగలవారు కావ్యజ్ఞులు. వాళ్లను ఆశ్రయించి వారి దగ్గర కావ్యం ఎలా రచించాలో, ఏ పదాలు మార్చి ఏ పదాలు కూర్చాలో (యోజనే) మాటిమాటికి నేర్చుకోవాలి. ఇది అభ్యాసం. ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలు మూడు కలిసి కావ్య నిర్మాణానికి, నిర్మించిన కావ్యం సర్వోత్కృష్టంగా ఉండడానికి కారణం అవుతాయి. అందుచేతనే 'హేతుః' అని ఏకవచనం ప్రయోగించబడింది. కాని 'హేతవః' అని బహువచనం ప్రయోగించబడలేదు. అనగా ఈ మూడు ఒక సముదాయంగా కలిసి ఉన్నప్పుడే కావ్య నిర్మాణం జరుగుతుంది.

<u>హేమచంద్రుడు క్రీ.శ. 1088 - 1172 :-</u>

హేమ చంద్రుడు కావ్య హేతువుల గురించి చర్చచేశాడు. నవనవోన్మేషశాలిని అయిన ప్రజ్ఞే ప్రతిభ అని అది సహజ, ఔపాధిక అని రెండు విధాలుగా పేర్కొన్నాడు. ''ప్రతిభా నవనవోల్లేఖశాలినీ ప్రజ్ఞా, అస్యకావ్యస్యేదం ప్రధాన కారణం. సాచ సహజౌపాధికీ చేతి ద్వివిధా''[19]. సమాధి సిద్ధమయిందే సహజ ప్రతిభ అన్నాడు. మనం జన్మ సంస్కారమనే అన్యథా అసాధ్యమనే అనుకునే ప్రతిభ, అలాంటిది కాననే, అది ప్రయత్న సాధ్యమనే దానికి సమాధి సాధనమని వివరించాడు. ప్రతిభ యొక్క అసాధారణ, అలభ్యతా భ్రాంతిని రద్దు చేశాడు. చింతామణ్యాది మంత్ర సిద్ధుల చేత పొందిన ప్రతిభ ఔపాధి అని చెప్పాడు. కావ్య హేతువుగా ప్రతిభనే హేమచంద్రుడు అంగీకరించాడు.

### వాగ్భటుడు క్రీ.శ. 1200 :-

వాగ్భటుడు తన వాగ్భటాలంకారంలో ప్రతిభ గురించి చెప్పాడు. ప్రతిభ మాత్రమే కావ్యానికి ముఖ్యకారణం. వ్యుత్పత్త్యభ్యాసాలు ప్రతిభకు దోహదం చేస్తాయి. అవి కావ్యకారణాలు కావు అని చెప్పాడు.

''ప్రతి భైవచ కవీనాం కావ్య కరణ కారణమ్ వ్యుత్పత్త్యభ్యాసే
తుతస్యామేవ సంస్కార కారకా నతుకావ్యహేతూ''[20]

### జగన్నాథుడు క్రీ.శ. 1620 - 1660 :-

సంస్కృత అలంకారికులలో ప్రతిభను గురించి చర్చించిన వారిలో జగన్నాథుడు చివరివాడు. జగన్నాథుడు కావ్యహేతువుగా ప్రతిభను పేర్కొని, ప్రతిభకు రెండు కారణాలని నిరూపించాడు. ఒకానొకడు మొదట ప్రతిభాహీనుడైనా పాండిత్యం సంపాదించిన తర్వాత ప్రతిభాశాలియై, కావ్యరచన చేస్తున్నాడు. ఇక్కడ ఇతని ప్రతిభకు కారణం వ్యుత్పత్త్యభ్యాసాలు. ఒకానొకడు వ్యుత్పన్నుడు కాలేకపోయినా దేవతావరప్రసాదం వల్ల మహాకావ్యాని వ్రాస్తున్నాడు. కాళిదాసు తెనాలి రామకృష్ణుడు మున్నగువారిని గూర్చి లోకంలో ప్రచారంలో ఉన్న కథలిందుకు తార్కాణం. ఇక్కడి ప్రతిభ దేవతా ప్రసాదలబ్ధమైనది. ప్రతిభలోని ద్వైవిధ్యమేర్పడుతుంది. జగన్నాథుడు కావ్యహేతువుగా ప్రతిభతోపాటు వ్యుత్పత్త్యభ్యాసాలను కూడా పేర్కొన్నాడు.

## కట్టమంచి రామలింగారెడ్డి క్రీ.శ. 19వ శతాబ్దం :-

ఆధునిక విమర్శకులలో కట్టమంచికి విశిష్టమైన స్థానం ఉంది. ఈయన వ్రాసిన కవిత్వతత్త్వ విచారం తెలుగులోని మొట్టమొదటి విమర్శనాత్మక గ్రంథం. భావనాశక్తిని గూర్చి చెప్పే సాహిత్య లక్షణం యింతవరకు మన సాహిత్యంలో లేదు. ఆంగ్ల సాహిత్యంలోని 'Imagination' అను పదానికి తెలుగే 'భావనాశక్తి'. కవితకు కావలసినది భావనాశక్తి అని చెప్పాడు. భావనాశక్తి వల్ల కవిత కన్నులకు కట్టినట్లుగా కనబడుతుంది. భావనాశక్తి అంటే వివిధ విషయాలను మనసులో ప్రతిబింబించునట్లు చేసే సామర్థ్యం. ప్రతిబింబించుటే కాదు ప్రత్యక్షంగా కనబడేటట్లు చేయటం. భావనాశక్తి లేని పాండిత్యం జీవంలేని ఆకారం వలె ఉంటుంది. జన్మతః కవి కావాలని, పఠనం అభ్యాసం మాత్రమే కవిత్వ సృష్టికి పరిపూర్ణతను సిద్ధింపచేయునని కట్టమంచి అభిప్రాయం. ''జన్మము చేతన కవి గావలయు గాని పఠనము అభ్యాసము నిలియుండిన మాత్రము చాలదు. తోడంబుట్టిన చాతుర్యముండినచో నివి సహాయభూతములై వృద్ధిని వికాసమును గల్పించ వచ్చును. స్వాధీనంబగు మనోగాంభీర్య మలవడి యుండదేని కృషిచేయుట విద్యున్నాటక మెరుపు వెలిదినట్లు, కొన్ని పురుగులు మాత్రము సృష్టికి వచ్చునేమో''[21] కట్టమంచి కూడా కావ్య హేతువుగా ప్రతిభను, ప్రతిభను వృద్ధిపరచడానికి వ్యుత్పత్తి, అభ్యాసాలు అవసరమని చెప్పాడు. ఇతని ఆలోచనా ధోరణి ప్రాచీనాలంకారికుల ఆలోచనా ధోరణికి దగ్గరగా ఉంది.

<u>విశ్వనాథ సత్యనారాయణ 20వ శతాబ్దం :-</u>

కవి, విమర్శకుడు విశ్వనాథ. కావ్యహేతువుగా ప్రతిభను పేర్కొంటూ ప్రతిభా ప్రదర్శనము మూడు విధాలుగా పేర్కొన్నాడు. ''మొదటిది శిక్షామార్గము. గురువు నేర్పును ఆ గురువు మహనీయుడు. అతడు నేర్పిన విద్య శిష్యుడు యథాతథముగా ప్రదర్శించును. దీనిలో సంప్రదాయశుద్ధి ఉంటుంది. దీనిని కాదనుటకు వీలుండదు. రెండవవాడు శిక్షితుడు కాడు. పూర్వకవులనుండి గ్రహించినవాడు. నిత్యాభ్యాసము చేత వారిని సమృద్ధిగా అనుకరించ గలడు. ఇతడును ప్రశంసాపాత్రుడే. మూడవవాడు ప్రతిభాశాలి. శిక్షామార్గ మెరిగినవాడు. పూర్వకవులను చదివినవాడు. ఆ పూర్వులిద్దరు చేసిన పనులనితడు కూడా చేయును. ఇతనికి ప్రధానమైనది స్వప్రతిభ. స్వానుభవము. నిరంతర మననము వలన నా విద్యలోని యా పూర్వకవులలోని మర్మములు తెలిసి కొని ఆ మర్మముల వంటి మర్మములను తాను ప్రయోగించును. తాను కల్పించి చేయును. వీడు ప్రతిభావంతుడు.''[22]

''భావస్థిరములయినపుడు కావ్యం అవతరిస్తుంది. భావము కదల లేదు. ఇతరములకు పోవలేక మగుచున్నది. ఇతరములు తెలిసికొనవలదు నట్లు చేయుచున్నది. తాను సహజముగ ఉన్నది. ఇది చాలా గొప్పది. దీనిని యీ సృష్టి వికారమునకు సృష్టి పరిణామమునకు సర్వమనోభావములకు

మూల భూతమైనదని చెప్పినను చెప్పవచ్చును. ఆ భావము నిత్యము. సర్వజగత్తు ప్రవర్తించినంత కాలమది యుండదు. అన్నియు దానినుండి వినిర్గమించును. అన్నియు పోయి దానిలో చేరును. ఈ భావము కూడా ఊహింపబడుచున్నది. ఊహచేత స్థిరమగుచున్నది. అది స్వతంత్రమై మానవ బుద్ధిచేత కల్పింపబడుచున్నదేమోయని యున్నది కాని సృష్టి పరిణామము నందు దానికొక స్థితి ఉన్నది.'' [23]

కావ్యంలో రెండు విషయాలుంటాయి. లోకప్రవృత్తి, కవి కల్పన లోకప్రవృత్తిని యథాతథంగా చిత్రించుట సాధ్యంకాదు. కావ్యంలో కల్పన తప్పక ఉంటుంది. విశ్వనాథ కావ్యకర్తను గురించికూడా చెప్పాడు. కవి కావ్యంలో శబ్దంతో వ్యవహరిస్తున్నాడు. రసానందాన్ని కలిగించే కావ్యనిర్మాత యైన కవి బ్రహ్మస్వరూప పరిజ్ఞానం కలవాడు. వివర్తమానమైన బ్రహ్మ పదార్థము లోకముగా ఎట్లు పరిణమించిందో తెలిసినవాడు. శబ్దబ్రహ్మ స్వరూప పరిజ్ఞాత. సర్వభావముల సర్వ రసముల పొదులు తెలిసినవాడు కావాలి. వాడు మహా పండితుడై ఉండాలి. పూర్వజన్మ సంస్కార విశేషం చేత పరమేశ్వర కరుణా కటాక్షం కలిగి అది ప్రతిభగా పరిణమించేడి యుపాధి కలవాడు కావాలి. వాడే మహాకవి.

కవి ధర్మపథంలో సంచరించాలి. న్యాయంగా బ్రతకాలి.

హృద్యంగా చింతించాలి. అప్పుడు కావ్యరచనా శిల్పపరిజ్ఞానాన్ని సంపాదించాలి. మహాకవులను చదివి రహస్యాలను తెలిసికోవాలి. అక్షరగత నాద పరిజ్ఞాత కావాలి. శబ్ద బ్రహ్మవేత్త కావాలి. ఆర్ద్రమైన మనః ప్రవృత్తి కలవాడు కావాలి. భాషాపాండిత్యం పూర్వకవి రచనల యందలి పరమ రహస్యముల సమగ్రజ్ఞానము కావాలి. అనగా వ్యుత్పత్తి, అభ్యాసములు కావ్య హేతువులు అని చెప్పాడు.

పైన చెప్పిన వ్యుత్పత్తి, అభ్యాసాలు కలవాడే భావకుడు. ఊరికే ఎవరికి ఏ భావంరాదు. వచ్చినదంటే దాని సంస్కారం బీజరూపంగా వాని హృదయంలో ఉన్నదనుమాట. కవి సహజశక్తి, చేత సొమ్ముచేసికొన్న విజ్ఞానం చేత ఒక పరిపాకము పొంది ఉంటాడు. పూర్వజన్మ సంస్కారం కూడా సముపాదేయమైన విషయమే. విశ్వనాథకూడ కావ్యహేతువులు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలను పేర్కొన్నాడు. పూర్వజన్మ సంస్కారంచేత, వ్యుత్పత్తి, అభ్యాసాలచేత కూడ ప్రతిభను పొందవచ్చుని పేర్కొన్నాడు.

<u>గుంటూరు శేషేంద్రశర్మ 20వ శతాబ్దం :-</u>

20వ శతాబ్దానికి చెందిన కవి విమర్శకుడు శేషేంద్ర (గుంటూరు శేషేంద్ర శర్మ) కావ్యహేతువుల గురించి విస్తృతమైన చర్చ చేసాడు. ' నానృషిః కురుతే కావ్యమ్ ' అను ప్రాచీన వాక్యాన్ని అనుసరించి శేషేంద్ర

కవి కావలసిన వాడు ముందు ఋషి కావాలి అని చెప్పాడు. ఋషి సమాధి స్థితిని అనుభవిస్తాడు. కవి కూడా ఈ సమాధి స్థితిని అనుభవించే ఉత్తమ కావ్యరచన చేయగలడు. కవిత్వం అనేది చూపునుండి ప్రారంభం అవుతుంది. కనుక కవితా విద్యాభ్యాసకుడు ఈ చూపు జన్మతః లేకపోతే నిజంగా దాన్ని అలవరచుకునే దగ్గర్నించే తన విద్యాభ్యాసాన్ని ప్రారంభించాలి. ఋషి కానివాడు కవి కాలేడు. మరి ఋషి ఎలా అవుతాడు అంటే దర్శనం చేత. దర్శనం అంటే వస్తువుల యొక్క విచిత్ర భావధర్మాంశ తత్వాన్ని చూడగలగడం. జ్ఞానచక్షువు చూచింది చెబుతాడు కవి. చర్మచక్షువు చూచింది చెపుతాడు కవి. కవితోపాటు ఋషికి కూడా జ్ఞానచక్షువు సమానంగా ఉండాలి. అయితే అది తత్వదర్శనం వరకే. ఆ తర్వాత ఎవరి దారి వారిది. ఆ దర్శనాన్ని సామాన్య భాషలో చెపుతాడు ఋషి. కవి విలక్షణ భాషలో శబ్దాల్లో ఉన్న అసామాన్య శక్తుల్ని కొల్లగొట్టి చెబుతాడు.

శేషేంద్ర కవిత్వాన్ని అప్రయత్నంగా జన్మ సంస్కార రూపమైన ప్రతిభ చేత వచ్చే ఆ అలభ్య వస్తువు అనడానికి వీల్లేదు అన్నాడు. సహజంగా కవిత్వం చెప్పేవారు ఉన్నారు. వ్యుత్పత్తి, అభ్యాసాలతో కవులయినవారు ఉన్నారు. వాల్మీకి, భవభూతి, కాళిదాసులు సహజకవులైతే, భారవి, మాఘ, భట్టు హర్షాదులు నేర్చుకున్న కవులు. రెండూ శిరోధార్యాలే.

శేషేంద్ర మమ్మటుడు చెప్పిన వ్యుత్పత్తినే పేర్కొంటూ ఇంకా వివరంగా చెప్పాడు. ''వర్తమాన తెలుగు మహాపండితులకి న్యూక్లియర్ ఫిజిక్సు, ఫిలాసఫీ, ఎకనామిక్సు, హిస్టరీ, జాగ్రఫీ, కెమిస్ట్రీ, బయాలజీ, జులజీ, ఫిజియాలజీ, ప్రాపర్టీస్ ఆఫ్ మేటర్, స్టాటిక్స్, డైనమిక్సు, జెనెటిక్సు, ఆస్ట్రానమీ, ఆస్ట్రాలజీ, వార్‌కాస్టు, ఏర్‌కాస్టు, జనరల్ సైన్సు, సివిక్సు, సోషియాలజీ, పొలిటికల్ సైన్స్, వార్తాపత్రిక అన్నీ కావాలి. పూర్వకాలపు కవులకంటే ఆధునిక కవులకి జ్ఞానార్జన విషయంలో భారం పెరిగింది. ఈ శాస్త్రాలన్నీ స్పెషలిస్టులు చదివి నట్లు చదవాలని కాదు. చదివి మానవజాతి గడించిన సమస్త విజయాల్నీ అనుభవించిన పరాజయాల్నీ తద్వారా మానవ మహాస్వరూపాన్ని దర్శించుకోవాలి అన్నాడు.''[24]

''నీలో అన్నీ ఉన్నాయి. నీలో లేనివి లేవు. ఇదే విజ్ఞాన శాస్త్రం చెపుతుంది. నీలో కవి ఉన్నాడు. శాస్త్రకారుడు ఉన్నాడు. నీలో సప్త సముద్రాలు ఉన్నాయి. పర్వతాలున్నాయి. పక్షులున్నాయి. చరాచర సృష్టి అంతా ఉంది. అయితే రెక్కలు ముడుచుకుని గూట్లో నిద్రిస్తున్న గువ్వలా ఉంది. అందుకే నీమహిమ నీకు తెలీదు. మొదట నీవు చేపలా నేల మీద ఈదావు. మృగంలా చేతుల్ని కూడా కాళ్లలా వాడి నాలుగింటి మీద నడిచావు. తర్వాత రెండు కాళ్లమీదనే నడిచావు. నెమ్మదిగా సూర్యచంద్రులు నడిచే ఆకాశాన్ని చూడగలిగావు. పశుపక్ష్యాదులు గ్రహణాల్ని, భూకంపాల్ని, తుఫానుల్ని

ముందుగా తెలుసుకుంటాయి. వాటి శక్తులు నీలో ఉన్నాయి. సృష్టి చక్రమంతా నీలో తిరుగుతోంది. నీవు సంకల్పించాలే గాని నీవు కాలేనిది ఏదిలేదు. మరి నీవు కవివి ఎందుకు కాలేవు. అనగలమనే భారతీయ ఆలంకారిక పరంపర అంతా తాత్పర్యంగా చెపుతుంది. నీ అంతశ్చైతన్య శక్తిని ఆవరించిన పొరల్ని ఛేదించి ఆ శక్తిని నిర్ముక్తం చేయి. దాని ఫలితం చూడు. ప్రతిభను సాధించడానికి ప్రయత్నం చేయాలి. మన ఆలంకారికులు ప్రతిపాదించిన వ్యుత్పత్తి, ఒక మిథునం. అందులో ఒకటి లోకానుభవం. రెండు అధ్యయనం. లోకానుభవం సాధారణంగా అందరికీ దొరికేది. అధ్యయనం ప్రయత్నం చెయ్యనిదే దొరికేది కాదు. ఇంకా ముఖ్యం లోకానుభవాన్ని అధ్యయనం ఉజ్జ్వలం చేయాలి. ఒకడు పొందిన లోకానుభవం వాడి పరిమిత స్వీయ అవధులు పట్టుకోగలిగినంత మాత్రమే. కాని అధ్యయనం అనేక జీవాత్మలు తమ అంగములలో పట్టుకుని పోగుచేసి ఇచ్చిపోయిన అసమిత బహుయుగీన అనుభవం. ఈ రెంటి కలయికే వ్యుత్పత్తి నిజ స్వరూపం. అంటే వ్యుత్పత్తి ఉజ్జ్వలిత అనుభవం. ఈ అనుభవమే మనిషికి సచేతన అంతర్ముఖత్వం ఇస్తుంది. ఇక ఆకృష్టించే అక్షికవిస్ఫోటం, దృగ్విశేషము ఇలాంటి కవితోత్పత్తి, క్రమం అనుగమిస్తుంది. అక్షికవిస్ఫోటంలోనుంచి నిర్ముక్తం చేయబడిన శక్తే, ప్రతిభ. ఆ ప్రతిభ చేతనే సమస్త వస్తుజాలంలోను ఒక విశేషం కోసం వెదుకుతుంది నీ కన్ను. దాని క్రియే అపూర్వంగా నవనవోన్మేషంగా ఉంటుంది. అదే కవిత్వ హేతువుగా శేషేంద్ర పేర్కొన్నాడు.'' [25]

భారతీయాలంకారికులు క్రీ.శ. ౬వ శతాబ్దం నుండి నేటివరకు కావ్యహేతువులు, ప్రతిభ గురించి చర్చ చేస్తూనే ఉన్నారు. భరతుని నుండి ఆధునికులైన కట్టమంచి, విశ్వనాథ, శేషేంద్రల వరకు కూడా కావ్యహేతువుగా ప్రతిభను పేర్కొనడం జరిగింది. భారతీయాలంకారికులందరూ భిన్నకాలాలకి చెందినవారైనా వారి ఆలోచనాధోరణిలో ఏకరూపకత కనిపిస్తోంది. తమ ముందు చెప్పిన ఆలంకారికుల భావాలకు గౌరవిస్తూనే తరువాత వచ్చిన ఆలంకారికులు కావ్య హేతువుల గురించి సమగ్రంగా వివేచించారు. కావ్యహేతువు ప్రతిభ అను అభిప్రాయంతో అందరూ ఏకీభవించారు. ప్రతిభే లౌకికులనుండి కళాకారుని వేరుచేసేది.

. . .

## జ్ఞా పి క లు

1. ''ఋగ్యజుస్సామ వేదోభ్యో వేదాచ్చా థర్వణ క్రమాత్

పాఠ్యంచాభినయం గీతం రసాన్ సంగృహ్య పద్మజః

వ్యకరచ చ్ఛాస్త్రమిదం, ధర్మకామార్థ మోక్షదం''

భరతుడు, నాట్యశాస్త్రము, పుట. 22.

2.'' గురూప దేశాధ్యయం శాస్త్రం జడధియో ప్యలమ్

కావ్యంతు జాయతే జాతు కస్యచిత్ ప్రతిభావతం''

భామహుడు, కావ్యాలంకారః, పుట. 6.

3. పైదే, పుట. 3.

4. ''శబ్దశ్ఛందోఽభిధానార్థా ఇతిహాసాశ్రయా ః కథాః

లోకోయుక్తిః కలాశ్చేతి మన్తవ్యాః కావ్యగైర్హ్యమీ''

పైదే, పుట. 4.

5. గుంటూరు శేషేంద్రశర్మ, కవిసేన మేనిఫెస్టో, ఇండియన్ లాంగ్వేజి ఫోరమ్, హైదరాబాదు, 1992, పుట. 164.

6. దండి, కావ్యాదర్శః, పుట. 48.

7. వామనుడు, కావ్యాలంకార సూత్రాణి, పుట. 16.

8. రామరాజ భూషణుడు, కావ్యాలంకార సంగ్రహము, పుట. 16.

9. ఐదే, పుట. 90.

10. రాజశేఖరుడు, కావ్యమీమాంసా, వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు,
నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాద్, పుట. 26.

11. సాచ ప్రతిభా ద్వివిధా; కారయిత్రీచ, భావయిత్రీ చ
కవేరుప కుర్వాణా కారయిత్రీ, ఐదే, పుట. 38.

12. భావ కస్యోప కుర్వాణా భావయిత్రీ, ఐదే, పుట. 41.

13. త్రిధా చసా బుద్ధిః - స్మృతిః, మతిః, ప్రజ్ఞేతి
అతిక్రాన్తార్థస్య స్మర్త్రీ స్మృతిః
వర్తమానస్య మన్త్రీ మతిః । అనాగతస్య ప్రజ్ఞాత్రీ
ప్రజ్ఞా । ఇతి సాత్రి ప్రకారాపి కవీనా ముపకర్త్రీ
ఐదే, పుట. 33.

14. కున్తకుడు, వక్రోక్తి జీవితమ్, సాహిత్య అకాడమీ, న్యూ ఢిల్లీ, 1977,
పుట. 45.

15. ''భూమనిందా ప్రశంసా సాసు నిత్య యోగే శి లామనే
సంసర్గే సి, వివక్షయాం భవన్తి మతు బాదయః''
షైదే, పుట. 46.

16. రామరాజ భూషణుడు, కావ్యాలంకార సంగ్రహము, పుట. 90.

17. రాజానక మహిమభట్టు, వ్యక్తి వివేక సంగ్రహము, అభినవ భారతి, గుంటూరు, పుట. 112.

18. మమ్మటుడు, కావ్యప్రకాశం, వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు, పుట. 6.

19. హేమచంద్రుడు, కావ్యానుశాసనం.

20. వాగ్భటుడు, వాగ్భటాలంకారం, పుట. 3.

21. కట్టమంచి రామలింగారెడ్డి, కవిత్వతత్త్వ విచారము, పుట. 20.

22. విశ్వనాథ సత్యనారాయణ, కావ్యానందము, అరవింద ప్రచురణలు, విజయవాడ, 1972, పుట. 268 - 69.

23. షైదే, పుట. 129.

24. గుంటూరు శేషేంద్ర శర్మ, కవిసేన మేనిఫెస్టో, పుట. 170.

25. షైదే, పుట. 174 - 175.


...

# పాశ్చాత్యుల దృష్టిలో కావ్యోత్పత్తి హేతువులు

భారతీయ ఆలంకారికులు కావ్య హేతువుల మీద చర్చ చేసినట్లే, పాశ్చాత్యులు కూడా కావ్యోత్పత్తి - హేతువుల మీద విస్తృతమైన చర్చ చేశారు. కవి అనుభవించిన లేదా ఊహాద్వారా తాదాత్మ్యం చెందిన సుఖ దుఃఖాదికములైన అనుభూతులు, అనుభవాల మూలంగా ఎన్నో భావాలు చెలరేగుతాయి. పాశ్చాత్య విమర్శకుల దృష్టి ముఖ్యంగా కవి హృదయంలో చెలరేగే భావాలపైన ఆ భావప్రేరకాలైన అనుభూతులపై కేంద్రీకృతమై ఉంది. ఆధునికుల దృష్టిలో భావశబ్దానికి విస్తృతార్థం ఉంది. భావ శబ్దాన్ని కవిపరంగా సహృదయ పాఠకుల పరంగాను ప్రయోగించవచ్చు. కవి హృదయంలో కలిగిన మనోవికారాలకి శబ్దమాధ్యమం ద్వారా పాఠకుల హృదయాల్లో కూడా తదనురూపమైన భావాలని కలిగించడం కవిత్వ ప్రయోజనాల్లో ముఖ్యమైంది. ఈ ప్రయోజనాన్ని సాధించడానికి కవి తన భావనాశక్తిని సమృద్ధిగా వినియోగించుకుంటాడు.

పాశ్చాత్యులు కావ్య హేతువుల గురించి పేర్కొంటూ Imagination, Fancy, Genius పదాలను ఉపయోగించారు. పాశ్చాత్యాలంకారికులు భారతీయులు ఉపయోగించిన 'ప్రతిభ' కు సమానార్థకంగా Imagination అనే పదాన్ని వాడారు. Imagination ని మనశ్శక్తివుగా పేర్కొన్నారు.

కవికి మామూలు మానవుడి కన్న విలక్షణమైన దృష్టి ఉంటుంది. ఆ దృష్టితోనే కవి అయినవాడు మనకు కనిపించే జగత్తునే అపూర్వంగా దర్శిస్తాడు. దర్శన తరువాత ఋషివలె సమాధి స్థితిని పొంది కావ్యాన్ని రాస్తాడు.[1] సమాధిస్థితి నుండి కావ్యం వచ్చే లోపు ఇమాజినేషన్ పాత్ర ఉంటుంది. ఇమాజినేషన్ వల్ల నూతన సృష్టి జరుగుతుంది. బంగారానికి మెరుగు పెట్టినట్లుగా ఇమాజినేషన్ వల్ల ఉత్తమమైన కావ్యం వస్తుంది. ఈ విషయాలను పాశ్చాత్యులు తమ తమ దృష్టిలో చెప్పారు. వారు చెప్పిన విషయాలను పరిశీలిస్తే వారి ఆలోచనా ధోరణి అవగతమవుతుంది.

## ప్లేటో క్రీ.పూ. 427 - 347 :-

పాశ్చాత్య ఆలంకారికులలో ప్లేటో మొట్టమొదటివాడు. ప్లేటు అభిప్రాయం ప్రకారం కళల్లో సృజనాత్మకతకు తావులేదు. నూతన సృష్టి జరగదు అన్నాడు. ఏ కళ అయినా ప్రపంచానుకరణే. నీటిలో ప్రతిబింబంలాగ కళలో ప్రపంచం ప్రతిబింబిస్తుంది. కవిత్వంలో కూడా ప్రకృతిలోని వస్తువుల అనుకరణే ఉంటుంది. కళను ప్లేటో ఆధ్యాత్మిక దృష్టితో, ఆదర్శ దృష్టితో చూశాడు. కవిత్వం విషయ వ్యామోహాలను పెంచుతుందని, మానవ సమాజం సుఖంతో, సత్ఫలంతో అభ్యుదయం సాధించటానికి అనువుగా విషయ ప్రవృత్తి, ప్రసారం కాకుండా

చేసి కల్పనలతో లోకాన్ని మత్తు పెడుతుందని భావించాడు. కవి ప్రవర్తకూ పిచ్చివాడికీ మధ్యస్థంగా ఉంటాడని, ఆవేశం కలిగినప్పుడే కవిత్వం చెప్పగలడని చెప్పాడు. ప్లేటో కళలు, కవిత్వం మానవాళిని అభివృద్ధి చేయటానికి గాని, విజ్ఞానవంతం చేయడానికి గాని తోడ్పడవని భావించి వాటిపట్ల కొంత చిన్న చూపు చూశాడు.

భగవంతుని సృష్టికి ప్రకృతి అనుకరణమని, ఈ అనుకరణకు అనుకరణగా కళలు, కవిత్వం వస్తాయని రెండింతల దూరంలో ఉంటాయని ఈయన వాదం. కళ అనుకరణకు అనుకరణమని ఈసడించాడు. కళాకారులు పొగుప సత్యాన్ని అందుకోవడానికి ప్రయత్నించాలి. కాని అనుకరణను అనుకరించి కళాఖండాలను సృష్టిస్తారు అని అన్నారు. [3]

<u>అరిస్టాటిల్ క్రీ.పూ. 384 - 322</u> :-

అరిస్టాటిల్ ప్లేటో శిష్యుడు. ఇతను విజ్ఞానియేగాక రసజ్ఞుడు కూడ. అందుచేత గురువుల అభిప్రాయాలను పరోక్షంగా పూర్వ పక్షం చేసి కావ్య కళకు అర్హమైన గౌరవాన్ని కల్పించాడు. కవిత్వతత్వంను గూర్చిన పాశ్చాత్య సిద్ధాంతాలలో అరిస్టాటిల్ ప్రతిపాదించిన అనుకరణ సిద్ధాంతం (Theory of Imagination)ప్రముఖమైనది. కళ ప్రకృతిని అనుకరిస్తుందని సిద్ధాంతీకరించాడు. అరిస్టాటిల్ గురువైన

ప్లేటో కవిత్వం భ్రాంతినుండి పుడుతోంది కనుక సత్యదూరం అని,
మూలవస్తువునేకది రెండింతలు దూరానికి అనుకృతి అని భావించాడు.
సృష్టికర్త కల్పనకు దృశ్యమాన ప్రపంచం అనుకరణం కాగా ప్రపంచాన్ని
కవిత్వ కళ అనుకరిస్తోంది. అనుకృతి కనుకృతి కనుక అది
గర్హ్యనీయమని అతని వాదం. కాని ఈ అభిప్రాయాన్ని వ్యతిరేకించుచు
కవిత్వ మద్భుత సృష్టి కాదని అది ప్రకృతి కనుకరణమని (Art imitates nature)
అరిస్టాటిల్ వాదించాడు. అనుకరణం మానవుని యందు స్వతః
సిద్ధంగా ఉండే వాసనా విశేషమని అదే కవిత్వ కళకు మూలమని
అతని సిద్ధాంతం. దృశ్యమాన ప్రపంచాన్ని కవి తన దివ్య చక్షువుచే
తిలకించి చిత్రించటానికి పూను కొంటాడు.

అరిస్టాటిల్ కవిత్వం రెండు విధాలు అని , అవి నీతి (moral)
సంబంధమైనది, మేధా సంబంధమైనది,(intellectual) కవి మేధను ఉపయోగించినపుడే
సంపూర్ణమైన కవిత్వం వెలువడుతుందని చెప్పాడు.

<u>డ్యూరర్ క్రీ.శ. 1471 - 1528 :-</u>

డ్యూరర్ జీనియస్ అనే పదాన్ని ప్రతిభకు సమానార్థకంగా
వాడాడు. జీనియస్ అనేది రెండు విధాలుగా ఏర్పడుతుందన్నాడు. ఒకటి
దేవతావర ప్రసాదం వల్ల, కాగా మరొకటి వివిధ శాస్త్రాల అభ్యాసంవల్ల
ఏర్పడుతుంది. దేవతావరప్రసాదం అంటే పుట్టుకతో వచ్చిన ప్రతిభ.

దీని వల్ల కవి సృజనాత్మక శక్తి ద్వారా కావ్య సృష్టి చేస్తాడు. జన్మతః ప్రతిభ లేకపోయినా ప్రకృతి మరియు వివిధ శాస్త్రాల అధ్యయనం పలువురి పెద్దల కావ్యాలను చూడడం ద్వారా కూడా ప్రతిభను సంపాదించుకోవచ్చు అని చెప్పాడు. ఈ రెండు విధాల ప్రతిభ ద్వారా కవి కావ్యాన్ని వ్రాయగలడు. [5]

## బేకన్ క్రీ.శ. 1561 - 1626 (BACON):

బేకన్ కావ్య సృష్టికి హేతువుగా ఇమాజినేషన్‌ని పేర్కొన్నాడు. మొదడు మూడు రకాలైన విషయాలను గ్రహిస్తుందని చెబుతూ ఇమాజినేషన్ వల్ల కావ్యాన్ని, జ్ఞాపక శక్తి వల్ల చరిత్రని, తార్కికత వల్ల ఫిలాసఫీలను సృష్టించవచ్చని చెప్పాడు. ఇమాజినేషన్‌లో సృజనాత్మక శక్తి కూడా ఇమిడి ఉంటుంది.

ఈ సృజనాత్మక శక్తి వల్లనే నూతన కావ్యసృష్టి జరుగుతుంది. ఇమాజినేషన్ వల్లనే మనం చూసిన వాటిని సరిగ్గా అవగాహన చేసుకొని ఆలోచనలను ఒక పద్ధతి ప్రకారం పెట్టవచ్చు. జ్ఞాపకశక్తి, అవగాహనల మధ్య ఇమాజినేషన్‌ను వారధిగా చెప్పుకోవచ్చు. ఇమాజినేషన్ వల్ల ప్రకృతిలో లేని విషయాలను సైతం సృష్టించవచ్చు. [6]

## డెస్ కార్ట్స్ :- (DESCARTE)

డెస్‌కార్ట్స్ ఇమాజినేషన్ పుట్టుకతోనే వస్తుందని అదే కావ్యహేతువుగా పేర్కొన్నాడు. మనం చూసిన వాటి గురించి బుద్ధి ద్వారా భావన ఏర్పడుతుంది. ఈ భావన వల్ల నూతన సృష్టి జరుగుతుంది. మనలో ఏర్పడే భావన, నూతన సృష్టుల మధ్య సమాధి యోగం కావాలన్నాడు. కావ్యహేతువులుగా ఆలోచన, జ్ఞాపకశక్తి, కల్పన, ఇమాజినేషన్‌లను పేర్కొన్నాడు. ఆలోచన అనేది బుద్ధికి సంబంధించినది. జ్ఞాపకశక్తి, మనంచూసిన విన్న విషయ పరిజ్ఞానం. కల్పన వల్ల లేని దానిని ఉన్నట్లుగా ఊహించవచ్చు. చివరది ఇమాజినేషన్. ఇదే కవిలోని సహజమైనది. ఈ సహజమైన ప్రతిభ వల్లనే నూతన సృష్టి జరుగుతుంది. ఈ నూతన సృష్టిలో, ఆలోచన, జ్ఞాపక శక్తి, కల్పనలు కూడా చోటు చేసుకుంటాయి. అంతేకాక కావ్యంలో అనుకరణ కూడా ఉంటుందన్నాడు. అయితే అది యధాతథ అనుకరణ కాదు. 7.

## హాబ్స్ క్రీ.శ. 1588 - 1679 :- (HOBBES)

హాబ్స్ కావ్య సౌందర్య హేతువులుగా ఇమాజినేషన్, (Imagination), జీనియస్ (Genius), తాదాత్మ్యం (Identification) లను పేర్కొన్నాడు.[8] జ్ఞాపక శక్తివలన కేవలం విషయాల మాత్రమే గుర్తు ఉంటాయి. ఇమాజినేషన్ వల్ల మనం

చూసిన వారికి భావ కల్పన చేసి ఒక ఉత్తమ రూపాన్ని ఇవ్వవచ్చు. హాబ్స్ అలంకారాల గురించి కూడా చెప్పాడు. భావనాశక్తి వలన అలంకారాలను సృష్టించవచ్చు. ఈ అలంకారాల వల్ల ఒక వస్తువు పట్ల ఇష్టాన్ని అయినా ఏవగింపు భావాన్ని అయినా కలిగించవచ్చు. జీనియస్ అనేది కళాత్మక ప్రజ్ఞ. ఈ కళాత్మక ప్రజ్ఞ వల్ల మేధస్సు యొక్క అన్ని పార్శ్వాలను ఉపయోగించి కావ్యాన్ని సృష్టించవచ్చు. ఈ జీనియస్ లో ఇమాజినేషన్ కూడా ఉంటుంది. తరువాతిది తాదాత్మ్యం. ఒక వ్యక్తితోగాని ఒక వస్తువుతో గాని లీనం అవడం. నాటకంలో నటుడు తాను నటించే పాత్రలో లీనం అయి నటిస్తాడు. అట్లా నటిస్తేనే నాటకం ఆస్వాదనీయంగా ఉంటుంది. అట్లాగే కవి తాను చెప్పే విషయాలలో లీనం అయి చెబుతాడు. కవి వస్తువులో లీనం అయినప్పుడే వస్తువును ఎంతో ఉత్తమంగా దర్శిస్తాడు.[9] లీనం అవడమనేది సమాధిస్థితి వంటిదే. హాబ్స్ ఒక వస్తువులో తాదాత్మ్యం చెంది జీనియస్ ద్వారా ఇమాజినేషన్ని ఉపయోగించుకొని ఉత్తమమైన కావ్యాన్ని సృష్టించవచ్చునని చెప్పాడు.

## ఎడిసన్ క్రీ.శ. 1672 - 1719 :- (ADDISON)

ఎడిసన్ ఇమాజినేషన్వల్లనే అందమైన కావ్యం ఏర్పడుతుందని చెప్పాడు. మన మేధలో ఎన్నో ఆలోచనలు వస్తూ ఉంటాయి.

ఆ ఆలోచనలను ఒక సక్రమమైన మార్గంలో పెట్టడానికి ఉపయోగపడేది ఇమాజినేషన్. ఒక వస్తువును చూసినపుడు భావనకలుగుతుంది. ఆ భావనను మళ్ళీ చెప్పేటప్పుడు నూతన సృష్టి జరుగుతుంది. ఒక పూలతోటను చూసి చిత్రించేటప్పుడు ఉన్నది ఉన్నట్టుగా చిత్రించలేము కదా. అలాగే మనసులోని భావాలకు కూడా ఇమాజినేషన్ ద్వారా కవి ఒక రూపాన్ని ఇస్తాడు. ఆనందం అనేది ప్రకృతిలోను కళలోను ఉంటుంది. ప్రకృతిని చూసినప్పుడు ఆనందం కలుగుతుంది. అలాగే ఆ ప్రకృతిని కావ్యంలో వర్ణించినప్పుడు కూడా ఆనందం కలుగుతుంది. [10]

<u>హ్యూమ్</u> :- (HUME)

హ్యూమ్ ప్రకారం కళ అనేది కొన్ని సూత్రాలకు లోబడి ఉండదు. మనం జగత్తులో అనేక విషయాలను చూస్తాం. వాటికి ఏకరూపకత అనేది ఉండదు. ఆ విషయాలను జ్ఞాపక శక్తి ద్వారా క్రోడీకరించి ఒక క్రమ పద్ధతిలో అమర్చడంలో ఇమాజినేషన్ పాత్ర ఉంటుంది. ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి ఇమాజినేషన్ ఉపయోగపడుతుంది. ప్రకృతికి అదే ప్రకృతిని కావ్యం వర్ణించినప్పుడు కలిగే ఆనందాన్ని విడమరచి చెప్పాడు. పచ్చగడ్డిని చూసినా ఆనందిస్తాము. అలాగే పళ్ళతోటను చూసినా ఆనందం కలుగుతుంది. గడ్డిని చూసినప్పటి కన్నా పూలతోటను చూసిన ఆనందం గొప్పగా ఉంటుంది. ఇమాజినేషన్‌క హద్దులు లేవు. బాహ్య ప్రపంచాన్ని, జ్ఞాపకశక్తిని మించిన సృష్టి చేయగలుగుతుంది.

కాంట్ 1724 - 1804 :- (KANT)

కాంట్ ఇమాజినేషన్ గురించి మాట్లాడుతూ అది మూడు విధాలు అని చెప్పాడు. అవి Reproductive imagination, Productive imagination, Aesthetic imagination.[12] Rep imagination లో కేవలం వస్తు సముదాయమే ఉంటుంది. అంటే మనం చూసినది జ్ఞాపక శక్తి ఆధారంగా గుర్తుపెట్టుకోవడం. స్వతంత్రమైన వ్యాపారం ఉండదు. Productive imagination లో జ్ఞాపకశక్తి ఆధారంగా వచ్చిన సమాచారాన్ని, విషయాలను ఒక క్రమ పద్ధతిలో పెట్టుకొని ఏది అవసరమో, ఏది అనవసరమో నిర్ణయించుకుంటుంది. మూడవది అయిన Aesthatic imagination లో Productive imagination లోని విషయాలకు మెరుగులుదిద్దటం, కొన్ని నూతనభావాలను చేర్చటం, కల్పనలు జోడించటం ఉంటుంది. Aesthatic imagination లో నూతన సృష్టి జరుగుతుంది. స్వతంత్రమైన వ్యాపార దక్షత కలది. అంటే Rep imagination లో అందిన సమాచారాన్ని, Productive imagination వడకట్టి ఏది అవసరమో నిర్ణయిస్తే Aesthatic imagination మార్పులు, చేర్పులు చేసి నూతన కావ్య సృష్టి చేస్తుంది.

హెగెల్ :-

హెగెల్ Imagination ని చక్కగా వివరించాడు.

Imagination as merely that eye of the mind. According to wordsworth the imagination is both a modifying and a creative power.[14]

కవి కేవలం భౌతిక పరిజ్ఞానం మీదే ఆధారపడితే కవి శబ్దానికి తగిన వాడు కాదు. కవికి కల్పనాశక్తి,. భావనాశక్తి, వీటన్నిటినీ మించిన అలౌకిక శక్తి, అవసరం. ఆ శక్తి, కవిని సాధారణ వ్యక్తి, కన్న విశిష్టమైన వ్యక్తిగా నిలబెట్టగలిగేది.

That intellectual lense through the medium of which the poetic observer sees the objects of his observations modified both in form and colour.[15]

కోలరిడ్జ్ :- (COLERIDGE)

కోలరిడ్జ్ Imagination ని సమగ్రంగా వివరించాడు. కోలరిడ్జ్ ఉద్దేశ్యంలో Imagination రెండు రకాలు. అవి Primary Imagination., Secondary Imagination. Primary imagination భౌతిక వస్తు, జ్ఞానానికి సంబంధించినదయితే Secondary imagination ఈ భౌతిక వాస్తవికత వెనక ఉన్న అంతస్సూత్రాలకి సంబంధించినది. భౌతిక విషయాలని అధిగమించి వాటి వస్తు, స్వభావాన్ని విసర్జించి నూతన సృష్టి చేసేది. యదార్థ విషయాలకి సంబంధించిన జ్ఞాపకాలే fancy .

కళ్ళకు కనిపించేది అంతా భావన. అదే fancy. ఆ భావనలో ఒక నిర్మాణాత్మక శక్తి బయలుదేరుతుంది. అదే creativity. Fancy వల్ల వచ్చిన creativity ని ఉపయోగించి కవి ఒక కొత్త సృష్టి చేస్తాడు. అదే కవి యొక్క వ్యాపారం. అదే Imagination. Imagination ఇంకా ఒక మెట్టు పైకి వెళ్తే Genius అన్నాడు. అంటే ప్రతిభావంతుడు అనే అర్థంలో Imagination ని అత్యంత ప్రతిభావంతుడు అనే అర్థంలో Genius ని ఉపయోగించాడు. Genius వల్ల సృష్టించిన కావ్యం ఉత్తమమైనది.[13]

<u>వర్డ్స్ వర్త్</u> :-

వర్డ్స్‌వర్త్ fancy గురించి, imagination గురించి ప్రాచీనుల కంటే విలక్షణంగా చెప్పాడు. వర్డ్స్‌వర్త్ **Fancy** అను పదాన్ని స్థూలంగా భౌతిక ప్రపంచ ప్రత్యక్ష జ్ఞానాన్ని సూచించడానికి ప్రయోగించాడు. Imagination అనే పదాన్ని ఈ భౌతిక వాస్తవికతని కవితామయం చేసే కల్పనాశక్తికి సమానార్థకంగా ప్రయోగించాడు. వర్డ్స్‌వర్త్ ఇమాజినేషన్‌ని మనస్ఫూర్తిగా పేర్కొన్నాడు. ఇమాజినేషన్ వల్ల ఉన్నది మార్పు చెందటమే కాకుండా నూతన సృష్టి కూడా జరుగుతుందని చెప్పాడు. మానవ మేధస్సులోని ఆలోచనలను కలపటమే ఇమాజినేషన్. ఈ ఇమాజినేషన్ వల్లనే కావ్యసృష్టి జరుగుతుంది.

The imagination then, I consider either as primary, or secondary. The primary imagination I hold to be the living power and prime agent of all human perception, and as a repetition in the finite mind of the eternal act of creation in the infinite I am. The secondary imagination I consider as an echo of the former, Co-existing with the conscious will, yet still as identical with the primary in the kind of its agency and differing only in degree, and in the mode of its operation.[16]

లలిత కళల్లోని రహస్య విషయం ఏమిటంటే - మహా ప్రతిభావంతుడు బహిర్విషయాన్ని, అంతర విషయంగాను, అంతర్ విషయాన్ని బహిర్విషయంగాను,! ప్రకృతిని ఆలోచనగానూ, ఆలోచనను ప్రకృతిగానూ చేయడం. దీన్నింకా వివరించాలంటే మహా ప్రతిభావంతుడు శరీరం మనస్సుగా మారడానికి (అంటే సార రూపంలో ఉండే మనస్సు) ప్రయత్నిస్తోందను ఫీలింగ్ మీద మహా ప్రతిభావంతుడు దృక్కుడౌతాడు. ప్రకృతికీ తన ఆత్మకూ ఏదో హేతువు చేత తెలిసికొన్న సామ్యం వల్ల, కళాకారుడు తన ఆదర్శాన్ననుసరించి ప్రకృతియొక్క రూపాలను సృష్టించ గల్గుతాడు. తన కళ్ళ ద్వారా చూసే, చెవుల ద్వారా వినే పరిమితమైన ప్రకృతే

అతని చైతన్యంలోని పరిమిత వస్తువులుగా (finite objects) ఏర్పడ్డుంది. ఐతే నిరవధిక అపరిమితమైన ప్రకృతిని మొత్తంగా అతడు 'భగవంతుని' లాగా కాక భగవంతుని యొక్క వస్త్వాత్మకమైన సంకల్పంగా లేక ఆలోచనగా గ్రహిస్తాడు. ఇలా, మానవుని హేతువు భగవంతుని హేతువుతో వివరించడానికి వీల్లేని విధంగా సంబంధించబడి ఉండడం చేత (Associated) మానవుని యొక్క imagination, ప్రకృతి రూపాలలో భగవంతుని నుంచి నిర్మించిన ఆయన ఆలోచనను తెలిసికోగలుగుతున్నది అన్నది కాలిరిడ్జ్ అభిప్రాయం.

<u>షేక్స్‌పియర్</u> :- (SHAKESPEAR)

షేక్స్ పియర్ ఇమాజినేషన్ అను పదాన్ని వాడలేదు. కాని కవికి కావలసిన లక్షణాలను వివరించాడు. కవి సామాన్య మానవుని కన్నా గొప్పవాడు. అంతర్గతంగా ఉన్న భావాలను వెలికి తీసి తన ప్రతిభతో కావ్యాన్ని వ్రాస్తాడు.

'The poet knows this is so, intuitively if not retionally, and he is a poet largely by virtue of the power he has, greater than other man., of perceiving hidden likenesses and by his words'.[17]

**షెల్లీ :-** (SHELLEY)

షెల్లీ కావ్యానికి కావలసిన ప్రధానమైన శక్తి, ఇమాజినేషన్ అని, ఇమాజినేషన్ యొక్క వ్యక్తీకరణే కావ్యం అని చెప్పాడు.

'Poetry, in a general sense, may be difined as the expression of the imagination'.[18]

ప్లేటో దగ్గర నుండి పాశ్చాత్యాలంకారికులందరు కావ్య హేతువుల గురించి మాట్లాడుతూనే ఉన్నారు. ప్లేటో అనుకరణ సిద్ధాంతం గురించి చెప్పాడు. దాని అతని శిష్యుడైన అరిస్టాటిల్ సమగ్రంగా వివరించాడు. అనుకరణ ద్వారా వచ్చే లలిత కళల గొప్ప తనాన్ని చెప్పాడు. డ్రైడర్ జీనియస్‌ని ప్రతిభకు సమానార్థకంగా చెప్తూ, కావ్య హేతువులుగా వ్యుత్పత్తి, అభ్యాసాలను కూడా చెప్పాడు. బేకన్ ఇమాజినేషన్ వల్ల, ప్రకృతిలోలేని విషయాలను స్వతం సృష్టించవచ్చుని అన్నాడు. డెస్‌కార్టీ సమాధి యోగం గురించి కూడా మాట్లాడాడు. హాబ్స్ ఇమాజినేషన్‌తోపాటు, అలంకారాల గురించి వివరించాడు. ఎడిసన్ కళ అనేది ప్రకృతి అనుకరణే అయినా కావ్యంలో ఆ ప్రకృతి ని వర్ణించినపుడు ఆనందం కలుగుతుందని గొప్పగా వివేచించాడు. హ్యూమ్ ఇమాజినేషన్ ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోవచ్చుని చెప్పాడు. కాంట్ ఇమాజినేషన్ లోని రకాలను చెబుతూ వాటితో కావ్య సృష్టి ఎట్లా

చేయువచ్చో, సమగ్రంగా వివరించాడు. హెగెల్ fancy ద్వారా ని ఉపయోగించి కవి కావ్య సృష్టి చేస్తాడు అదే imagination అని Imagination ఒకమెట్టు పైకి వెళ్తే Genius అని చెప్పాడు. వర్డ్స్‌వర్త్ కూడా fancy, imagination ల గురించి ప్రాచీనుల కంటే విలక్షణంగా చెప్పాడు. వర్డ్స్‌వర్త్ imagination ని మనస్తత్త్వకున్నుగా పేర్కొన్నాడు. కాలరిడ్జ్ imagination ని పూర్వుల కంటే సమగ్రంగా వివేచించాడు. Fancy గురించి కూడా వివరించాడు. షేక్స్‌పియర్ ఇమాజినేషన్ అన్న పదాన్ని వాడక పోయినా కావ్య కర్తకు కావలసిన లక్షణాలను చెప్పాడు. షెల్లీ కూడా కావ్యహేతువుగా ఇమాజినేషన్‌ని పేర్కొన్నాడు. పాశ్చాత్యాలంకారికులందరూ భిన్న కాలాలకు చెందిన వార్కైనా వారి ఆలోచనా ధారలో సారూప్యం గోచరిస్తోంది. ప్లేటో దగ్గర నుండి కావ్య హేతువుల గురించి చర్చ చేస్తున్నా వారి ఆలోచనలు భిన్నంగా ఉన్నా భావ సారూప్యం మాత్రం గోచరిస్తోంది. కావ్య హేతువుగా ఇమాజినేషన్ అని అందరూ అంగీకరించారు.

. . .

# సూచికలు

1. Prescott, the Poetic Mind, Great Seal Book, New York, 1951, Page, 139.

2. Plato presents in his work as much of an object of nature as is perceptifly reflected on a smooth surface like that of water or mirror.

   K.C. Pandy, Comparative Aesthetics, Vol. II, the Chowkhamba Sanskrit Series Office, Banaras, 1956, Page, 11.

3. There are many tables in the world, but there is one idea or form (Platonic Idea) of a table. When a carpenter makes a tables he produces a mere semblance of this idea. Which is the one real table lying beyond all the tables which have been or can be made. So that the idea for over present very general purpose, is out side the world altogether and when the artist sits down in front of the Carpenter's table to paint a picture of it, the picture that results is a copy of some thing which is itself a kind of shadow of the real object. Thus the artifact is removed at two stages from reality.

Plato, The Republic, Tra. Richard W. Sterling and William C. Scott, New York, W. Marton, 1985.

4. Art is one of the two kinds of virtue. 1. moral 2. intallectual. It is intellectual virtue. It is creative activity under intellectual direction.

K.C. Pandy, Comparative Aesthetics, Vol.II, Page, 41.

5. Durer's conception of genius is a compromise between two views of the cause of artistic beauty, 1. gift of God and 2. mechanical skill controlled by scientific laws. He hold that no amount of favourable nature can take the place of natural gift. The former supplements the latter. Genius the gift of God. According to him is a imagination which harnesses figures. It is a creative power. So rich and spontaneous that it can continue new production indefinitely. But this gift needs cultivation through study of nature and mathamatical and natural sciences. Genius according to him is un accountable and in exhaustible. Brought to perfection by study

6. According to Bacon imagination produces poetry, memory produces history and reason produces philosophy. Though at first he seems to regard the imagination to be as impertant as memory and understanding. Yet he changes his ppinion later on and gives to imagination the position of a messenger between the two.

   Ibid, Pg. 225.

7. Ibid, Page, 184.

8. Ibid, Page, 225.

9. When a person identifies himself with another Eg: an actor or dramatist. When he imagines himself to be the hero of a piece, he compounds the images of his person with the images of actions of the original hero.

   Ibid, page, 227.

10. Imagination not only as a creator of new and original constructs, but also as a receiver of images of such constructs such mental constructs reflected on imagination, are the sources of pleasures of imagination.
    Ibid, page, 235.

11. Hume argues that although the imagination is free to join ideas together in any may that it pleases and, although this freedom is in fact one of the distinguishing characterstics which mark off imagination from memory, yet it does not always join ideas at random.

    Mary Wornock, Imagination, Berkley, University of California Press, 1978, Page, 16.

12. कुमार विमल, सौन्दर्य शास्त्र का तत्व, राजकमल प्रकाशन, नयी दिल्ली, 1981, पृ. 15.

13. K.C. Pandy, Comparative Aesthetics, Vol. II, page, 459.

14. Prescott, the Poetic mind, Page, 143.

15. Words worth Prose works, Ed. G. Grossart, Page, 465.

16. S.T. Coleridge, Biographia Literaria, Oxford University Press, Oxford, 1969, Page, 202.

17. Caroline F.E. Spuorgeon, Shakespears imagery and what it tells us, The University Press, Cambridge, 1961, page 50.

18. Nevilla Robers, Shelley at Work A critical enquiry, Clarendon Press, Oxford, 1967, page, 308.

...

# ప్రతిభ - ఇమాజినేషన్

ఆలంకారికులు భిన్న కాలాలకు, భిన్న భాషలకు చెందినవార్కైనా వారి ఆలోచనా ధోరణిలో సాదృశ్యం, సారూప్యం కనిపిస్తున్నాయి. ప్రతిభ - ఇమాజినేషన్ పదాలు రెండూ సమానార్థాలు కలవి. ఇంతవరకు భారతీయ ఆలంకారికులు, పాశ్చాత్య ఆలంకారికులు ప్రతిభ - ఇమాజినేషన్ మీద చేసిన చర్చలను పేర్కొనడం జరిగింది. ఇక ఈ ప్రకరణంలో భారతీయ పాశ్చాత్య ఆలంకారికుల ప్రతిభ - ఇమాజినేషన్‌లను తులనాత్మకంగా వివేచించడమౌతుంది.

భారతీయ ఆలంకారికులలో మొట్టమొదట పేర్కొనదగినవాడు భరతుడు. భరతుడు 'ప్రతిభ' అన్న పదాన్ని వాడలేదు. కాని 'అనుకరణ' అనే పదాన్ని వాడాడు. ఇదే విధంగా పాశ్చాత్య ఆలంకారికులలో మొట్టమొదట చెప్పుకోతగ్గవాడైన ప్లేటో కూడా 'అనుకరణ' అనే పదాన్ని వాడాడు. భరతుడు నాట్యశాస్త్ర పరంగా చెప్పిన విషయాలనే కావ్యపరంగా కూడా అన్వయించుకోవచ్చు. కావ్యహేతువులు అని భరతుడు చెప్పకపోయినా కావ్యసామగ్రి కింద లోకవృత్తాలను పరిశీలించటం, వ్యుత్పత్తి అవసరమని పేర్కొన్నాడు. కావ్యంలో అనుకరణ అంటే కేవలం అనుకరణే కాదు. నూతన సృష్టి కూడా ఉంటుంది. ఇటు వంటి భావాలనే పాశ్చాత్యాలంకారికుడైన ప్లేటో శిష్యుడు అరిస్టాటిల్ చెప్పాడు. ప్లేటో ప్రకారం అనుకరణ అంటే ప్రకృతిలోని వస్తువులను యథాప్రకారంగా కావ్యంలో అనుకరించటమే. కాని అరిస్టాటిల్ కావ్యంలో అనుకరణ ఉన్నా అది ఉన్నది ఉన్నట్టు అనుకరించేది కాదని నూతన సృష్టి జరుగుతుందని చెప్పాడు.

ప్రతిభ పుట్టుక గురించి భారతీయ ఆలంకారికులలో రెండు రకాలైన వాదాలున్నాయి. ప్రతిభ సహజంగా పుట్టుకతో వచ్చేది అని కొందరాలంకారికులు పేర్కొనగా, అట్లా కాకుండా ప్రతిభ గురూపదేశం వల్ల, లోకవృత్తాలను చూడటం వలన కూడా లభిస్తుంది కనుక ఉత్పాద్యం అని మరికొందరాలంకారికులు పేర్కొన్నారు. ఈ రెండు విధాలుగాను ప్రతిభ ఏర్పడుతుందని అను వారు కూడా ఉన్నారు.

భామహుడు, వామనుడు, కుంతకుడు, మహిమభట్టు మొదలైన ఆలంకారికులు ప్రతిభ పుట్టుకతో వస్తుందని చెప్తూ దండి, రుద్రటుడు, రాజశేఖరుడు, హేమచంద్రుడు, జగన్నాథుడు, ఆధునికులైన కట్టమంచి, శేషేంద్రల వరకు 'ప్రతిభ' సహజము, ఉత్పాద్యము అనే రెండు విధాలుగాను ఏర్పడుతుందని, సహజమైన ప్రతిభకు వ్యుత్పత్తి, అభ్యాసాల ద్వారా మెరుగు పెట్టుకోవచ్చునని అది ఉత్పాద్యం అవుతుందనే పేర్కొన్నారు.

పాశ్చాత్యాలంకారికులలో డ్యూరర్ ప్రతిభ గురించి ఇటువంటి ప్రతిపాదననే చేశాడు. కావ్య హేతువుగా ప్రతిభను పేర్కొని అది సహజమనీ, ఉత్పాద్యమనీ రెండు విధాలుగా ఏర్పడుతుందని చెప్పాడు.

భారతీయాలంకారికులు ఎక్కువగా సమాధి గురించి మాట్లాడారు. భారతీయాలంకారికులలో సమాధి పద్ధతిని మొదట దండి ప్రతిపాదించాడు.

సమాధి వేళ సిద్ధించేది సహజమైన ప్రతిభ అని హేమచంద్రుడు. సమాధియోగం సరిగా లేనిచో ఉత్తమ కావ్య సృష్టి జరుగదని క్షేమేంద్రు కూడా చెప్పాడు. పాశ్చాత్యాలంకారికులలో డెస్కార్ట్స్ కావ్యం ప్రకృతికి అనుకరణే అయినప్పటికీ మనలో ఏర్పడే భావన నూతన సృష్టుల మధ్య సమాధియోగం అవసరమన్నాడు. పాశ్చాత్యాలంకారికుడు హాబ్స్ కూడా సమాధి స్థితిని గూర్చి చెప్పాడు. కవి వస్తువులో లీనం అయినప్పుడే వస్తువును ఎంతో ఉత్తమంగా దర్శించగలడని చెప్పాడు.

ప్రతిభను గురించి చర్చ చేసిన భారతీయ ఆలంకారికులలో రాజశేఖరుడు ఎన్నదగినవాడు. ప్రతిభ అనేది రెండు రకాలని, అవి కారయిత్రి, భావయిత్రి ప్రతిభలని కవికి సంబంధించినదని వివరించాడు. ఇదే విధంగా పాశ్చాత్యాలంకారికుడైన కాలరిడ్జ్ ఇమాజినేషన్ గురించి తన భావాలను వెలువరించాడు. ఇమాజినేషన్ రెండు రకాలు అవి Primary Imagination Secondary Imagination.

మహిమభట్టు ప్రతిభను జ్ఞాన నేత్రంతో పోల్చాడు. ఇది కవికి గల మనశ్చక్షువు. ప్రతిభ వల్లే కవికి రూపం ప్రత్యక్షం అవుతుందన్నాడు. వర్డ్స్ వర్త్ కూడా ఇమాజినేషన్ని మనశ్చక్షువుగా పేర్కొన్నాడు. ఇమాజినేషన్ వల్ల ఉన్నది మార్పు చెందటమే కాకుండా నూతన సృష్టి కూడా జరుగుతుందని చెప్పాడు.

ధనంజయుడు ప్రతిభ వల్లనే లోకంలోని అన్ని వస్తువులు సుందరంగా కనిపిస్తాయని చెప్పాడు. పాశ్చాత్యాలంకారికుడైన ఎడిసన్ కూడా ఇమాజినేషన్ వల్లనే అందమైన కావ్యం ఏర్పడుతుందని, ప్రకృతి కూడా సుందరంగా దర్శన మిస్తుంది అని అభిప్రాయపడ్డాడు.

జగన్నాథుడు ప్రతిభ రెండు విధాలని, ప్రతిభలోని ద్వి విధాన్ని బట్టి కవిత్వంలోను హెచ్చుతగ్గులు ఏర్పడతాయని వివరించాడు. హెగెల్ కావ్యహేతువుగా ఇమాజినేషన్, జీనియస్‌ల గురించి చెప్పి ఇమాజినేషన్‌లో కన్నా జీనియస్ వల్ల సృష్టించిన కావ్యం ఉత్తమమైనదని పేర్కొన్నాడు.

భారతీయాలంకారికులందరూ కావ్యహేతువుగా ప్రతిభను అంగీకరించినట్లుగా పాశ్చాత్యాలంకారికులందరూ కావ్యహేతువుగా ఇమాజినేషన్‌ని అంగీకరించారు. భారతీయాలంకారికులు కావ్యహేతువుగా ప్రతిభను పేర్కొంటూ వ్యుత్పత్తి, అభ్యాసాల ప్రాముఖ్యాన్ని విపులంగా చర్చించారు. ప్రతిభ వల్ల సృష్టించలేనిది లేదు. మనో నేత్రానికి అందనిది లేదు. పాశ్చాత్యాలంకారికులు కూడా కావ్యహేతువుగా ఇమాజినేషన్‌ని అంగీకరిస్తూ, వ్యుత్పత్తి, అభ్యాసాల గురించి కూడా చెప్పారు. ఇమాజినేషన్‌కి హద్దులు లేవు. బాహ్య ప్రపంచాన్ని, జ్ఞాపక శక్తిని మించిన సృష్టి ఈ ఇమాజినేషన్ చేయగలుగుతుందని సూత్రీకరించారు.

| భారతీయాలంకారికులు కావ్య హేతువుగా పేర్కొన్నది. | పాశ్చాత్యాలంకారికులు కావ్యహేతువుగా పేర్కొనినది. |
|---|---|
| భరతుడు క్రీ.పూ. 100 - క్రీ.శ.300 | ప్లేటో క్రీ.పూ 427 - 347 |
| అనుకరణ సిద్ధాంతం గురించి వివరించాడు. ప్రతిభను కావ్య హేతువుగా పేర్కొన్నాడు. | అనుకరణ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. కావ్యంలో కేవలం అనుకరణే ఉంటుందన్నాడు. |
| భామహుడు క్రీ.శ. 500 - 700 | అరిస్టాటిల్ క్రీ.పూ. 384 - 322 |
| కావ్య హేతువుగా ప్రతిభని సూత్రీకరించి వానితో పాటు ప్రజ్ఞను గురించి కూడా వివేచించాడు. | అనుకరణ సిద్ధాంతం గురించి సమగ్రంగా వివరించాడు. కావ్యంలో కేవలం అనుకరణే కాదు కవి ప్రతిభ కూడా స్థానం ఉంది అని పేర్కొన్నాడు. |
| దండి క్రీ. శ. 500 - 700 | డ్యూరర్ క్రీ.శ. 1471 - 1528 |
| మొట్ట మొదట సమాధి పద్ధతిని ప్రతిపాదించి కావ్య సృష్టిలో దాని పాత్రను విశదీకరించాడు. | కావ్యహేతువుగా జీనియస్, ప్రతిభలను పేర్కొని వాటిలోని తారతమ్యాల గురించి చెప్పాడు. |

వామనుడు క్రీ.శ. 750

కావ్యహేతువుగా ప్రతిభను పేర్కొన్నాడు.

రుద్రటుడు క్రీ.శ. 525 - 575

ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలు కావ్య హేతువులు అని వాని గురించి వివేచించాడు.

ఆనందవర్ధనుడు క్రీ.శ. 860 - 890

కావ్య హేతువుగా ప్రతిభను పేర్కొని కావ్య కర్మను గురించి కూడా చెప్పాడు.

రాజశేఖరుడు క్రీ.శ.900 - 925

కావ్య హేతువుగా ప్రతిభను పేర్కొని అది రెండు రకాలని కారయిత్రి, భావయిత్రి ప్రతిభల గురించి సమగ్రంగా వివరించాడు.

ధనుంజయుడు. క్రీ.శ.974 - 996

కావ్య హేతువు ప్రతిభ అని చెప్పాడు.

బేకన్ క్రీ.శ. 1561 - 1626

కావ్యసృష్టికి హేతువు ఇమాజినేషన్ అని సూత్రీకరించాడు.

డెస్‌కార్ట్స్ క్రీ.శ. 1600

కావ్య హేతువుగా ఆలోచన, జ్ఞాపక శక్తి, కల్పన, ఇమాజినేషన్‌లను పేర్కొని వివరించాడు.

హాబ్స్ 1588 - 1679

కావ్య హేతువుగా ఇమాజినేషన్, జీనియస్, ఆనందాత్మంలను పేర్కొన్నాడు.

ఎడిసన్ క్రీ.శ. 1672 - 1719

కావ్య హేతువుగా ఇమాజినేషన్ని పేర్కొని వివరించాడు.

హ్యూమ్ క్రీ.శ. 1700

కావ్య హేతువుగా ఇమాజినేషన్ని పేర్కొని కావ్య సృష్టిలో దాని పాత్ర గురించి చెప్పాడు.

**కుంతకుడు క్రీ.శ. 950 - 1000**

కావ్య హేతువుగా ప్రతిభను పేర్కొన్నాడు.

**అభినవ గుప్తుడు క్రీ.శ. 980 - 1020**

కావ్య హేతువుగా ప్రతిభ, ప్రజ్ఞలను గురించి చెప్పాడు.

**మహిమభట్టు క్రీ.శ. 1020 - 1100**

కావ్య హేతువుగా ప్రతిభను పేర్కొన్నాడు. అంతేకాక ప్రతిభను ఒక తత్వంగా జ్ఞాన నేత్రంగా వివరించాడు.

**మమ్మటుడు క్రీ.శ. 1050 - 1100**

కావ్య హేతువుగా శక్తి, వ్యుత్పత్తి, అభ్యాసాలను గుర్తించి వాటి ప్రాముఖ్యాన్ని చెప్పాడు.

**కాంట్ క్రీ.శ. 1724 - 1804**

కావ్య హేతువుగా ఇమాజినేషన్‌గా గుర్తించి అది మూడు విధాలుగా వింగడించాడు. అవి

4. Reproductive imagination
5. Productive imagination
6. Aesthetic imagination

వీటిని గురించి వివరించాడు.

**హెగెల్ క్రీ.శ. 1770 - 1831**

కావ్య హేతువుగా ఇమాజినేషన్‌ని పేర్కొంటూ, ఫాన్సీ (Fency) గురించి కూడా విపులంగా వివేచించాడు.

**వర్డ్స్‌వర్త్**

కావ్య హేతువుగా ఇమాజినేషన్‌ని పేర్కొంటూ ఫాన్సీ (Fancy) ని గురించి కూడా చర్చించాడు.

**హేమచంద్రుడు. క్రీ.శ.1088 - 1172**

సమాధిని గురించి చెప్పి కావ్య హేతువుగా ప్రతిభని పేర్కొన్నాడు.

**వాగ్భటుడు క్రీ.శ. 1200**

కావ్యహేతువులు ప్రతిభ, వ్యుత్పత్తి, అభ్యాసాలని చెప్పి వివరించాడు.

**జగన్నాథుడు క్రీ.శ. 1620 - 1660**

కావ్య హేతువుగా ప్రతిభను దానితోపాటు వ్యుత్పత్తి, అభ్యాసాలను గురించి కూడా వివేచించాడు.

**కట్టమంచి క్రీ.శ. 1900**

కావ్య హేతువుగా ప్రతిభను పేర్కొని దాన్ని వృద్ధి పరచడానికి వ్యుత్పత్తి, అభ్యాసాలు అవసరమన్నాడు.

**విశ్వనాథ క్రీ.శ. 2000**

కావ్య హేతువుగా ప్రతిభను దానితో పాటు వ్యుత్పత్తి, అభ్యాసాల ప్రాధాన్యాన్ని గురించి చెప్పాడు.

**కోల్‌రిడ్జ్**

కావ్య హేతువుగా ఇమాజినేషన్ని పేర్కొంటూ అది రెండు విధాలని, అవి

1. Primary imagination
2. Secondary imagination

వీనిని గురించి వివరించాడు.

**షేక్స్పియర్**

కావ్యహేతువుగా ఇమాజినేషన్ అను పదాన్ని వాడలేదు. కాని కవికి కావలసిన లక్షణాలను చెప్పాడు.

**షెల్లీ**

కావ్య హేతువుగా ఇమాజినేషన్ని పేర్కొన్నాడు.

శేషేంద్ర క్రీ.శ. 2000

కావ్య హేతువుగా ప్రతిభ, వ్యుత్పత్తి,
అభ్యాసాలను గురించి వివేచించాడు.

కవి

కావ్యం

కావ్య హేతువు

భారతీయాలంకారికుల దృష్టి — పాశ్చాత్యాలంకారికుల దృష్టి

ప్రతిభ — ఇమాజినేషన్.

భారతీయాలంకారికులు కావ్య హేతువుల గురించి తాత్త్విక దృష్టితో చెప్పగా పాశ్చాత్యులు కళా దృష్టితో చెప్పారు. "ఇచటి సారస్వతము వేదానుయాయి, అచటి సారస్వతము మానవుని ఆలోచనా సంబంధి. ఈ మహాభేదము రెండు సారస్వతములను భిన్నములుగా చేయుటకు చూపించటకు కారణమగుచున్నది. మరియు ఇంకొక భేదమున్నది. ఆ దేశ చరిత్రకు ఈ దేశ చరిత్రకు చాలా భేదమున్నది. ఇచటి నాగరికత అనాది సిద్ధమైనది. వేదము నందలి విశ్వాసములందు, సంప్రదాయములందు నిరూఢమైనది. వారి నాగరికత చరిత్ర వృద్ధి పొందిన కొలది రాజ్యములు విస్తరించిన కొలది తత్త్వ వేత్తల వ్యాఖ్యానముల కొది విజృంభించినది." [1]

భారతీయులలో మొదటి నుంచి కావ్యరచన చేసిన వారు ఋషులు కనుక వారి వివేచన అంతా తాత్త్విక దృష్టితోనే సాగింది. పాశ్చాత్యులలో అలా జరగలేదు. అందువలన వారు లౌకిక దృష్టితో, కళాదృష్టి తోనే వివేచన చేశారు.

భారతీయాలంకారికులు చెప్పిన ప్రతిభ, ప్రజ్ఞ, శక్తులలో పాశ్చాత్యాలంకారికులు చెప్పిన ఇమాజినేషన్, ఫాన్సీ, జీనియస్‌లు గతార్థాలౌతాయి. పదాలు ఏవైనా పరమార్థం ఒకటే. ప్రతిభయే ఇమాజినేషన్.

" ఒక వస్తువును మరొక దానితోనూ, ఒక వ్యక్తిని మరొవ్యక్తితో పోల్చి కూడడం నిత్య జీవితంలో మనకు పరిపాటి. ఒక వస్తువు మంచి, చెడ్డలను, ' ఒక విషయం బాగోగులను పరిశీలించి వాటి విలువ కట్టడానికి, వాటికి ఇతర వస్తువులతో కానీ, విషయాలతో కాని పోల్చి చూడవలసి వస్తుంది. సాహిత్యంలోను వైజ్ఞానిక రంగంలోను మహోత్కృష్టమయిన విద్యలు, విజ్ఞాన రంగంలో ప్రగతి తులనాత్మక పరిశీలన వల్లనే సాధ్య పడ్డాయి.

భాషాశాస్త్ర రంగంలోను, వాఙ్మయ రంగంలోను తులనాత్మక ప్రధానమయిన చర్చా వ్యాసంగం జరిగిన తరవాతనే ప్రాచ్య - పాశ్చాత్య దేశాలు మరింత దగ్గరయ్యాయి. సమాన తత్వములను, భిన్న దృక్పథాలను పరిశీలిస్తూనే 'తులనాత్మక పరిశీలన ' మానవజాతిలో గల సమ్మైక్యతను నిరూపిస్తుంది. భాషాగతం కాక, భావగతమయిన ఏకరూపకతను ప్రతిపాదిస్తూ, సమస్త మానవ జాతిలో ఏకత్వ భావాన్ని పెంపొందిస్తుంది. " [2]

మనం అంతా ఒక్కటే అను భావాన్ని సాహిత్య పరంగా నిరూపించ గలిగే సాధనం తులనాత్మక పరిశీలన మాత్రమే.

## వ్యాపికలు


1. విశ్వనాథ సత్యనారాయణ, కావ్యానందము, అరవింద ప్రచురణలు, విజయవాడ, 1972, పుట. 37.

2. తెలుగులో పరిశోధన, రజతోత్సవ సంచిక, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమి, హైదరాబాదు, 1981, పుట. 316.


...

# ప్రతిభాప్రదర్శకాలు

లలిత కళల సృజనలో [భావుకత] ప్రతిభకు ఎంతో ప్రాముఖ్యముంది. ప్రతిభ అమూర్తం. అమూర్తమైన ప్రతిభాశక్తిని మూర్తిమత్వం చేసేవి, సాక్షాత్కారింప చేసేవి, ప్రసన్నం చేసేవి, అలంకారాలు, భావచిత్రాలు, ప్రతీకలు. సృజనలో కళాకారుడు నూతన సృష్టి, రూపకల్పనలు చేస్తాడు. వీటికి భావన భావుకత ఎంతో అవసరం. అంటే కళాకారుని సృజనశక్తే భావనాశక్తి అన్నమాట. లలిత కళలన్నింటిలోను మొట్టమొదట పేర్కొనదగినది సాహిత్యం. అది సార్వజనీనం. (Universal)

కవి భావనాశక్తి, ఒక వస్తువును చూసినపుడు కాని ఒక అనుభవం ఎదురైనపుడు కాని వాటిని పోలిన లేదా వాటిలో సంబంధం ఉన్న అనేక అంశాలను స్మృతి పేటిక నుండి వెలికితీస్తుంది. ఈ అంశాలు కవి స్వయంగా చూసినవి, అనుభవించినవి కావచ్చు. లేదా విన్నవి, చదివినవి కావచ్చు. వీటిలోంచి సమర్థవంతమైన వాటిని ఎన్నుకొని కళా సృజనలోకి తెస్తుంది. కవి తన పరిసరాలను మామూలు మనిషిలాగా చూడడు. తన చుట్టూ ఉన్న ప్రపంచంలోని ప్రతీకలను, సంకేతాలను చూస్తాడు. కవి భావుకత బట్టి ఈ సంకేతాల అర్థాలు మారుతుంటాయి. కవి హృదయంలో కలిగిన మనో వికారానికి శబ్ద మాధ్యమం ద్వారా పాఠకుల హృదయాల్లో,

కూడా తదను రూపమైన భావాలను కలిగించడం కవిత్వ ప్రయోజనాల్లో ముఖ్యమైంది. ఈ ప్రయోజనాన్ని సాధించడానికి కవి ఉపమాది అలంకారాల ప్రయోగం, కవి సమయాలు, ప్రతీకలు, భావచిత్రాలను వాడతాడు. తెలుగు కవిత్వానికి సంబంధించి నంతవరకు చివరి రెండు పద్ధతులు పాశ్చాత్య కవిత్వ ప్రభావంతో వచ్చినవి.

<u>అలంకారాలు :-</u>

సాహిత్య సౌందర్య సారభోధకులో ఆ గగగణ్యుడు కాళిదాసు 'ఉపమాకాళిదాసస్య' అనే ప్రతీతికి కారణం సౌందర్యానికి అలంకారానికి గల సంబంధం వలననే. 'సౌందర్యమలంకారః' [1] అనునది వామనుడి నిర్వచనము. అతడు సౌందర్యమలంకారమని చెప్పి వేని వలన కావ్యానికి సౌందర్యం వస్తుందో అవి కూడా అలంకారాలే అని వివరించాడు. దండి కావ్య శోభాకరాలైన ధర్మం అలంకారాలని పలికాడు. శోభ ఆస్వాదనయోగ్యమైన కావ్యలక్షణం. కళా ప్రయోజనాన్ని అలంకారం సాధిస్తుంది. మానవజీవితంలో అలంకారాలు ఒక భాగం.

'' వేదాలు ఏనాటివో అలంకారాలు కూడా అనాదివే. ఎంత ప్రగాఢము అతి గూఢము అయిన విషయములైన అలంకార సహాయములో మనోహరముగ సుబోధముగ చేయవచ్చు. ఇది ఋషి కవుల ఆమోదమునే కాక ఆదరము పొందిన కవిత్వ సాధనము. వేదకాలంలో

శబ్దాలంకారాలున్నాయి. అర్థాలంకారంలో సాదృశ్యమూలకములగు ఉపమా రూపకాతిశయోక్త్యాదులే కాక సాదృశ్యములో పనిలేని నిరుక్త్యాదులు కూడా ఉన్నాయి. వర్ణ్యమునలంకార మండితము చేసి చెప్పడం వలన ప్రయోజనాన్ని వేదద్రష్ట లంగీకరించారు. [2]

కవి ప్రథమ పరిస్పందమైన ప్రతిభావ్యాపారబలంతో గుణాలు, వర్ణన అను రెండవ వ్యాపారంచే అలంకారాలు కలుగుతాయి. భారతీయ కావ్యశాస్త్ర ప్రపంచంలో అలంకార ప్రాధాన్యాన్ని నిరూపించిన ప్రథముడు భామహుడు. భరతుని రస ప్రధాన కావ్యలక్షణ ఫలంగ అలంకారాది కావ్యసామగ్రి నిరుపయోగం అనే భావం ప్రబలుతున్న కాలంలో సాహిత్య లక్షణ సిద్ధాంత నిర్మాణానికి ప్రయత్నించి అలంకారాలకు భామహుడు ప్రథమ తాంబూలాన్నిచ్చాడు. మహాకవి సూక్ష్మభావ కల్పని కారయిత్రీ ప్రతిభతో కావ్య బద్ధం చేయాలంటే అలంకారాలు ఎంతో తోడ్పడతాయి.

ప్రతిభ హేతువుగా పుట్టిన అలంకారం కవిత్వ స్థాయిని నిర్ణయించడంలో విమర్శకునికి తోడ్పడడమే కాక కావ్య సౌందర్య హేతువుగా కూడా ఉండడం చేతనే 'సౌందర్యమలంకారః' అని ఆలంకారికులు నిర్ణయించారు. సారూప్యత లేని రెండు విభిన్న వస్తువుల మధ్యన సాదృశ్యాన్ని, ఏది ధర్మాలలో, రూపాలలో

ప్రాణాలలో కవి చూప కల్పినప్పుడే అలంకార సృజన జరుగుతున్నది. కేవలం కవితా రూపానికే కాదు. అలంకారం సృజించేది. అలంకారం కవిత్వానికి ప్రాణాన్ని, ఆత్మను కూడా సిద్ధింప చేస్తుంది. [3] వాల్మీకి, వ్యాసాది ఋషికవులును, కాళిదాసాది కవి ఋషులును తమ కావ్యాలచే ఈ విషయాన్ని నిరూపించారు. కావ్యశాశ్వతత్వానికి అలంకారాలు తోడ్పడతాయి.

" అలంకారమునకు రెండు ముఖ్యాంశములు కలవు. మొదటిది కవి ప్రతిభ లేక కవి ప్రజ్ఞ, లేక కవి కౌశలము, రెండవది విచ్ఛిత్తి, వైచిత్ర్యము, చారుత్వము, చమత్కారము, సౌందర్యము లేక హృదయత్వ మనియు పేర్కొనబడును. కవి ప్రతిభాత్మకమును, విచ్ఛిత్తి, విశేషాత్మకమును నైనపుడే అలంకారమను పేర బరగుననియు, వాక్యము దోషాభావమాత్రమ్మై వెలుగుచున్నను కవి ప్రతిభాత్మక విచ్ఛిత్తి, విశేషత్వము లేనిచోనది అలంకారము గాదనియు జయరథుడు చాటి చెప్పెను. దీని వలన కవి కౌశలము గానరాని చోట అలంకార ముండనేరదనియు, అలంకారమునకు కవి ప్రతిభయే ప్రధానాంశమనియు తేటపడును." [14]

కవి ప్రథమతః మనిషి, అంతతః కూడా మనిషే. ఈ సత్యం సచేతన అనుభవ క్రమంలోనే తెలుస్తుంది. ఆ జ్ఞానం కవికి ఒక నేత్రాన్ని ప్రదానం చేస్తుంది. ఆ నేత్రం ఒక మాటని ప్రదానం చేస్తుంది. అదే కవిత్వం అనబడుతుంది. కనుక మనిషిగా

బలకడం చేత పొందబడే ఫలం కవిత్వం. ఆ ఫలం పొందినవాడు కవి. కవి మానవుని మార్గాన్ని తాను సృష్టించిన అలంకారంతో ప్రదీప్తం చేస్తాడు. 5.

మహాకావ్యాలలో అలంకారాలు కవి కూర్పు, తీర్పు, నేర్పులచే సుందరమ్మై అలరారుతాయి. ప్రతి అలంకారము గాథను భూతులను, మధురార్థములను పింపుతుంది. అటువంటి వాటినే అలంకారాలుగా స్వీకరించాలి. లక్షణం సరిపోయినంత మాత్రాన రాదు కావ్యాంకాలలో అలంకారాలకు సముచితస్థానం ఉంది. అలంకారాలు శబ్దాలంకారాలని, అర్థాలంకారాలని ప్రధానంగా రెండు రకాలు. ఉభయాలంకారాలని మూడవ తరగతిని కూడా కొందరు పేర్కొన్నారు. అలంకారాలన్నీ శబ్దాలంకారాలే. అయినా ప్రాధాన్య వివక్షచే శబ్దాలంకారాలని, అర్థాలంకారాలని చేసిన విభజనను అధిక సంఖ్యాకులు ఆమోదించారు. అలంకారాల సంఖ్యను ఒక్కొక్కరు ఒక్కొక్క విధంగా పేర్కొన్నారు. భరతుడు నాట్యశాస్త్రంలో యమకమనే ఒక శబ్దాలంకారాన్ని, ఉపమా, దీపక, రూపకాలనే మూడర్థాలంకారాలను పేర్కొన్నాడు దండి ముప్ఫయ్ నాలుగు, మమ్మటుడు యభై తొమ్మిది, విద్యానాథుడు అరవై ఆరు, చంద్రాలోక కర్త నూట ఒకటి, అప్పయ్య దీక్షితుల వారు నూట ఇరవై ఆరు అలంకారాలను పేర్కొన్నారు.

అంగ్లంలో Simile (ఉపమ), Metaphor (రూపకం), Hyperbole (అతిశయోక్తి), Vision (భావికం), Irony (వ్యాజస్తుతి), Allegory (అప్రస్తుత ప్రశంస) Personification Epithal, Synocoloche, Metonomy, Euphemision, Paradose (విరోధాలంకారము), Peramanisia (శ్లేష), Climax (సారము), అను అలంకారము మాత్రం కలవు. ఇందులో కొన్నింటిని మనవారు అలంకారాలుగా గ్రహించరు. లక్షణగా గ్రహిస్తారు. 6.

<u>భావ చిత్రాలు</u> :-

ఆధునిక కవితకు అలంకారం భావచిత్రం. కవిత్వంలో ఏ వస్తువును తీసి కొన్నుష్టికి దాన్ని అభివ్యక్తం చేయడం భావచిత్రాల ద్వారానే జరుగుతుంది. కవి తన భావనాశక్తివల్ల, తన ఇచ్ఛవచ్చినట్లు, కవిత్వ సృష్టి చేయగలడు కనుకనే అతనిని అపరబ్రహ్మ అని అన్నారు. కవిత్వ సృజన వేళలో కవిలో ఒక అలౌకిక ప్రపంచం ఆవిష్కరింపబడుతుంది. అతను ఒక విధమ్మైన అచేతనావస్థలో ఉంటాడు. అతనికి తెలియ కుండానే కవిత్వం ప్రవహిస్తుంది.

'' రచయిత చిత్రించదలచుకొన్న సమస్తను శక్తి,

వంతంగా, సంగ్రహంగా, ధ్వనిమయంగా చెప్పటానికి తోడ్పడే శిల్ప సాధనం భావచిత్రం. అదే దాని ఆకృతి, అదే దాని అలంకారం, అదే దాని ఆస్వాదన శక్తి. అదే దాని అభివ్యక్తి '' 7.

కవి తన భావనాశక్తి, సహాయంతో తాను పొందిన అనుభూతులకు (అమూర్తం) తాను చూసిన సంఘటనలకు (మూర్తం) రూపకల్పన చేసే ప్రయత్నం చేస్తాడు. దీనికే భావనాశక్తి, షె అంశాలకు సాదృశ్యమైన అనేక అంశాలను సేకరించి వాటి చిత్రాలను తయారు చేస్తుంది. ఇవే భావ చిత్రాలు. భావ చిత్ర సృజనలో మూలమైన అంశం సాదృశ్యం. కవి తాను చూసిన వస్తువులకు తన అమూర్తమైన భావాలకు సహాయకంగా వాటిలో సాదృశ్యం గల కొన్ని వస్తువుల సహాయం తీసుకుంటాడు. అంటే ఒక వస్తువు ద్వారా మరొక వస్తువును వ్యంజింప చేస్తాడు. ఒక అంశాన్ని ఉన్నదున్నట్టుగా చెప్పిన దాని కంటే మరొక వస్తువు ద్వారా వ్యంజించడం వల్ల పఠిత కావ్యానుభవాన్ని కవి ఉద్దేశించిన అనుభవాన్ని పొందగలుగుతాడు. సాదృశ్యమూలకాలైన ఉపమ రూపకాలు భావచిత్ర సృజనలో సమర్థవంతంగా పని చేస్తాయి. అందుకే చాలా మంది పాశ్చాత్యాలంకారికులు Image కు సమానార్థకంగా ఉపమ (Simili) , రూపకాలను (Metaphor) పేర్కొనడం జరిగింది.

స్పర్జియన్ ఇమేజ్‌కు సాదృశ్యం మూలమని అందుకే ఉపమా రూపకాలు ఇమేజ్ అని చెప్పవచ్చు అని అంటుంది.

I use the term image here as the only available word to cover ellery kind of simile as well as every kind of what is really compressed.[9]

పాగెల్ భావ చిత్రాన్ని రూపకం, ఉపమల మధ్య ఉండే అంశంగా పేర్కొన్నాడు.

We may place the image midway between the metapher and the Simile.[10]

...

## రూపకం - ఉపమ Metaphor's - Simile

రూపకంలో ఉపమేయానికి ఉపమానానికి అభేదం ఉండగా ఉపమలో వాటికి మధ్య వలె, లాంటి, వంటి ఉపమా వాచకాల సహాయంతో పోలిక చెప్పడం కనిపిస్తుంది. ఇంకొక రకంగా చెప్పాలంటే రూపకంలో అభిధార్థం కంటే వేర్వైన లక్ష్యార్థం ఉండగా ఈ లక్ష్యార్థాన్ని విప్పి అభిధార్థం చేయడం ఉపమలో ఉంటుంది. [11]

రూపకానికి ఉపమకు పదార్థ నిర్మాణంలో ఉన్న భేదం (Semantic difference) ఏమిటంటే అన్ని ఉపమలు నిజాలు కాగా చాలా మటుకు రూపకాలు అబద్ధాలు. ఎందుకంటే లోకంలో ఒక వస్తువు మరొక వస్తువును పోలి ఉండవచ్చు. కాని ఒక వస్తువు మరొక వస్తువు కాదు. అయితే రూపకంలో అసత్యం ఆలోచనా సత్యం అవుతుంది. [12]

భావ చిత్రాల చిత్రీకరణలో రూపకం పాత్ర చాలా ముఖ్యమైనది. కవిత్వంలో ఉన్న రకరకాల భావచిత్రాలను జోడించినట్లైతే అది మొత్తంగా రూపకం లాగా వ్యవహరించే అవకాశం ఉంది. [13] ఒక కవితలో రకరకాల భావ చిత్రాలుంటాయి. అవి అన్ని ఒకే అంశానికి సంబంధించి ఉంటాయి. ఈ అంశం కవిత మొత్తం చదివిన తరువాత బోధపడుతుంది. ఇది రూపకలక్షణం వల్లనే సాధ్యమవుతుంది.

నవనవోన్మేషశాలిని అయిన ఈ భావనశక్తి, ఎప్పుడైతే నూతనమైన అంశాలను (భావచిత్రాలు మొ||) సృజించలేక పోతుందో అప్పుడు సారంలేని కవిత్వం వస్తుంది. భావచిత్ర సృజన కళ యొక్క వ్యాపారం. అది భావనాశక్తి వల్ల జరుగుతుంది. ఎప్పుడైతే భావన మూర్తిమత్వం పొందుతుందో, అప్పుడే భావచిత్రాల సృష్టి జరుగుతుంది. [14]

భావ చిత్రాల సృష్టిలో భావనాశక్తి, తన పాత్రను ఎలా నిర్వహిస్తుందో చూద్దాం. మొదటకవి ప్రత్యక్షంగా అనుభవించిన అనుభూతుల సహాయంతో స్మృతిలో ఉన్న భావచిత్రాలను మేల్కొలుపుతుంది. తరువాత వాటిని శిల్పంగా పోతపోస్తుంది. ఈ విధంగా చేయటంలో స్మృతిలోని బింబాలు కొంత మారుతాయి. లేనట్లయితే మామూలు మనిషికి, కవికి తేడా ఉండదు. స్మృతిలోని బింబాలు సరళంగా ఉండాయి. వాటిని భావనాశక్తి, సంశ్లిష్టంగా రూపొందిస్తుంది. భావ చిత్రాల సృష్టిలో స్మృతి ప్రధాన పాత్ర వహిస్తుంది. [15]

కవి ప్రత్యక్షంగా పొందిన అనుభూతులే కాకుండా, కాల్పనిక అనుభూతులు కూడా భావచిత్రాలుగా రూపొందే అవకాశం ఉందని మనోవైజ్ఞానిక వేత్తలు చెపుతారు. కనుకనే కవి తాను చూడని అంశాలను కూడా చక్కగా చిత్రీకరించడం కనిపిస్తుంది. [16]

వస్తువును వాచ్యం చేయకుండా భావచిత్రాలు ద్వారా ప్రతీయమానం చేయటం వల్ల, భాషను, భావచిత్ర సమర్థణ సమర్థంగా శిల్పీకరించటం వల్ల, వస్తువూ, భాషా అలంకార రూపమైన భావ చిత్రాలుగా మారిపోతాయి.[17]

...

## ప్రతీక

ప్రతీక ప్రతిభా సృష్టి. ''ఆధునిక కవితలో అభివ్యక్తికి అక్షరాల కంటే ప్రతీకలు ప్రధానంగా ఉపయోగపడుతున్నాయి. కవిపొందుతున్న అనుభూతిని పరితకందించే వాఙ్మయ ప్రతీక సింబల్. ఈ ప్రతీక కావ్యంలో వస్తు సమన్వయానికి తోడ్పడవచ్చు. కావ్యాస్వాదన సౌలభ్యానికి తోడ్పడవచ్చు. వాస్తవం నుండి కవి తప్పు కోవడానికి మార్గం కావచ్చు. సుప్తమైన స్మృతిని జాగృతం చేయడానికి హేతువు కావచ్చు. అలంకారంగా శోభించవచ్చు.''[17]

భావుకత భావచిత్రానికి ఎలా మూలమో, భావచిత్రం అట్లాగే ప్రతీకకు మూలం. భావుకత రూపత్వాన్ని పొందినపుడు భావచిత్రాలేర్పడ్డాయి. ఈ భావచిత్రాలు పదే పదే అవే పునరుక్తమయి నిశ్చితార్థంలో ప్రయోగింపబడితే అవి ఒక విధమైన ప్రతీకలుగా పరిణమిస్తాయి. ప్రతిభ యొక్క పూర్ణ విలసనం ప్రతీకలో కనిపిస్తుంది.

'' కవిత్వంలో రాజీ లేదు. ఉత్తమజాతి కవి ఐనవాడు తప్పని సరిగా దార్శనికుడు అయి తీర్తాడు. ద్రష్ట ఐనవాడే ప్రతీకను వాడగల్గుతాడు. వేద ఋషులందరూ ద్రష్టలు. అందుకే వారి ఋక్కుల్లో ప్రతీకలు పుంఖాన పుంఖంగా దొర్లుకుంటూవచ్చాయి.[18]

ప్రతీకలకి కవి సమయాలకి కొన్ని సాదృశ్యాలు ఉన్నాయి. కవి సమయాల గురించి భారతీయ ఆలంకారికులలో రాజశేఖరుడు పేర్కొన్నాడు. అయితే కవి సమయాలు' అనే పదాన్ని ప్రయోగించలేదు. 'కావ్య సమయాలు' అని పేర్కొన్నాడు. కవి సమయాలు భావాలను సంక్షిప్తంగా వ్యక్తం చేయు సాధనాలు. ఇవి భాషలో జాతీయాలుగా, అలంకారాలుగా న్యాయాలుగా, లోకోక్తులుగా స్థిరపడి పోయాయి. కవి సమయాలను ఏ శాస్త్రాలలో కూడా చెప్పలేదు. కేవలం పరంపరగా మాత్రమే వచ్చాయి. పూర్వ విద్వాంసులు సహస్ర శాఖలు గల సాంగవేదాలను, అవగాహన చేసికొని, శాస్త్రాలను తెలిసికొని, దేశాంతరాలను, ద్వీపాంతరాలను పరిభ్రమించి గ్రహించినవి, అనుభవించిన విషయాలు. దేశకాలాంతర వశమున అన్య విధంగా తోచిన అదే విధంగా నిబందించి తత్పద్రూపోచితంగా సాధు కల్పన చేయటం కవి సమయం. వీటికి మూల స్వరూపం తెలియదు. పూర్వ ప్రయోగాలు మాత్రమే ఆధారం. ధర్మం అనగానే ఆవును చూపించడం, ముఖాన్ని పద్మంతోపోల్చడం కవి సమయాలు. ఈ కవి సమయాలు అప్పటికే రూఢి అయిపోయినవి. ఒక విధంగా వీటిని సిద్ధ ప్రతీకలు అనుకోవచ్చు. వీటిలో కొత్పదనంగాని, కవి ప్రతిభకు గాని ఇందులో తావు ఉండదు. ''సాహిత్య శాస్త్రాచార్యులలో అనేకులు కవి సమయాలకి అంతగా ప్రాముఖ్యాన్ని ఇవ్వ లేదు. అలంకార సామగ్రిగా భావించి వదలివేశారు.'' 19 కవి సమయాలే కొన్ని మార్పులతో ప్రతీకలుగా ఏర్పడతాయి.

ప్రతీక కూడా ప్రతిభ - ఇమాజినేషన్ల ఫలితంగానే ఆవిర్భవిస్తుంది. ప్రతీక అన్ని లలిత కళల్లోనూ కనిపిస్తుంది. వస్తువు లోని వాస్తవాన్ని అభివ్యక్తం చేయడం ప్రతీకలోని ప్రత్యేకత.

''ప్రతీకలు మొదట్లో కొంత కొత్తగా అనిపించినా క్రమంగా అవి జాతికి అలవాటుపడుతాయి. ఒక్కొక్కసారి కొన్ని ప్రతీకలు ప్రయోగదోషాల ఫలవంతం కాకపోవచ్చును కూడా. ఇలా కావటానికి విమర్శకులు చెప్పే ముఖ్యమైన కారణాలు రెండు కనబడుతున్నాయి. 1. ప్రతీక మరీ వైయుక్తికంకావటం. 2. పాత ప్రతీకకు పరిపరి విధాల అర్థాలను కల్పించి వినూత్నానుభవాలకు ప్రేరకంగా ప్రయోగించటం. మొదటి దానిలో ఉన్న సమస్య ఏమిటంటే కవి తాను సమాజ చేతనలో ఒక భాగమైనా, సామూహిక చేతన స్పందించగలిగే ప్రతీకలను ఎన్నుకొన్నప్పుడే కవితకు ప్రతీకాత్మక ప్రయోగంలో విశ్వజనీనత కలిగించలేనిది వ్యక్తి, అనుభవం వరకు మాత్రమే పరిమితమై లోకానికి అర్థం కానితనాన్ని సృష్టిస్తుంది. రెండవది - ఒక ప్రతీక ఒక కాలంలో, ఒక అనుభవానికి ప్రాతినిధ్యం వహిస్తూ, రూఢి కెక్కి ఉండగా, కవి తాను చెప్పదలచుకొన్న సిద్ధాంతానికి అనుగుణంగా దానికి వినూత్నార్థ కల్పనాన్ని, అనుభవస్ఫురణాన్ని కలిగించి తన కాలంలో దానికొక కొత్త జీవితాన్ని ఇస్తాడు. ఇది ఫలవంతం కావటం కూడా విశ్వజనీనత మీదనే ఆధారపడి ఉంటుంది''.[20]

‘‘ శేషేంద్ర శర్మ ధ్వని కంటే సింబలిజం చాలా గొప్పది అని పేర్కొన్నారు. అంతేకాక అలంకారికులు సాహిత్య పరాకాష్ఠగా చెప్పే ధ్వని కంటే సింబలిజం చాలా గొప్పది. సింబలిజం ఒక విరాట్ స్వరూపం అయితే ధ్వని దాని పాదం వరకే వస్తుంది. ధ్వని కేవలం శబ్ద శక్తి, వ్యవహారం. కాని సింబలిజం దృగ్వ్యవహారం. సదసద్విలేక వ్యవహారం. వైదిక వ్యవహారం. అగ్నిజ్వాలకు పువ్వు సింబల్. సింబలిస్టు వస్తువుల్లో నుంచి వాస్తవాన్ని పిండుకుంటాడు. వ్యవహారిక భాషలో లేక సాహిత్య వ్యవహారంలో చెప్పాలంటే సింబలిస్టు వస్తువులో సింబల్‌ని చూస్తున్నాడు. కనుక సింబల్ అని వ్యవహరింపబడుతుంది’’.[21] అరవిందుడు కూడా సత్యాన్ని వస్తురూపంలో ఆవిష్కరించడమే ప్రతీక అని చెప్పాడు.[22]

కళలో ప్రతీకలు కేవలం గుర్తులు కాదు. గుర్తులు భావానికి కాని సృష్టికి కాని సంబంధించినవి కావు. అభిధలో లాగా వస్తువుకి ఒక పేరు పెట్టినట్లు, ఒక్కొక్క వస్తువుకు లేక విషయానికి చిత్రాత్మకమైన ఒక బొమ్మని ఖాయం చేసినప్పుడు దాన్ని గుర్తు అంటున్నాం. ఈ బొమ్మకూడా చిత్రలేఖన కళలలో వలె ఉండదు. ట్రాఫిక్ సింబల్సు అని పిలువబడే వన్నీ ఇలాంటి గుర్తులే. లెక్కలలో అంకెలన్నీ, బీజగణితంలోని అక్షరాలన్నీ ఇలాంటి గుర్తులే. కళకీ వీటికి సంబంధం లేదు.[23]

ప్రతీకలో ఒక భావానికి కాని ఒక విషయానికి కాని మరొక వస్తువు ప్రాతినిధ్యం కనిపిస్తుంది. ప్రతీక అన్ని లలిత కళల్లోనూ ఉన్నా సాహిత్య క్షేత్రంలోనే విరివిగా వినియోగం అవుతోంది. '' ప్రతీక ప్రధానమైన రచనలో కవి ఎన్నుకొనే ప్రతీకయే దాని ప్రతిష్ఠను, ప్రయోజకత్వాన్ని ప్రమాణాన్ని నిర్ణయిస్తుంది.[24]

...

## జ్ఞాపికలు

1. వామనుడు, కావ్యాలంకార సూత్రాణి, పుట. 1.

2. ఎస్.ఎల్. నరసింహారావు, ఆంధ్రమహాభారతము, అలంకార సమీక్ష, లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్, హిందూపురం, 1981, పుట. 7.

3. ముదిగొండ వీరభద్రయ్య, కళాతత్త్వశాస్త్రం, పుట. 107.

4. రాఘవయ్యంగారు, [illegible] పాచ్ పబ్లికేషన్స్, హైదరాబాదు, 1995, పుట. 234.

5. గుంటూరు శేషేంద్రశర్మ, ఆధునిక మహాభారతం (నా దేశం - నా ప్రజలు) ఇండియన్ లాంగ్వేజ్ ఫోరమ్, హైదరాబాదు, 1993, పుట. 9.

6. రామరాజ భూషణుడు, కావ్యాలంకార సంగ్రహము, పుట. 79.

7. జి. వి. సుబ్రహ్మణ్యం, సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు, తెలుగు అకాడమి, హైదరాబాదు, 1991, పుట. 590.

8. The image may exist as discription or (as in our examples) as Metaphor Rene

Wellek, Austin Warren, theory of Literature, Pengiun Books, Harmondsmorth, 1985, Page, 188.

9. Spurgeon Caroline F.E., Shakespear's Imagery and What is tells us, Page.5.

10. Hegel, The Philosophy of fine art, Page, 144.

11. Special meaning of a metaphor is identical with the literal meaning of a correspon-ding simili.

Donald Davidson, on metaphor - what metaphors mean (essay), page, 36.

12. Notice what happence what a sentence we use as a metaphor believing it false, comes to be thought true become of a change in what is believed about the world.

Ibid, page, 40.

13. What gives a metaphor its power is precisely the compling of the images of which all Metaphors are composed.

Archivald Maclieish, Poetry and experience, Cambridge, 1960, page 81.

14. बिम्ब - विधान कला का क्रिया पक्ष है । जो कल्पना से उत्थित होता है । जब कल्पना मूर्त्त रूप धारण करता है । तब बिम्बों की सृष्टि होती हैं । कुमार विमल, सौन्दर्य शास्त्र का तत्व, पृ. 217

15. स्मृति में सुरक्षित बिम्ब प्राय: इकट्ठे और अश्लिष्ट होते है । कल्पना उन्हें संश्लिष्ट बनाकर कला में प्रस्तुत करता है ।
ఐదే, పే. 221.

15. बिम्बों के सम्बन्ध में मनोविज्ञान की एक उद्भूत मान्यता । यह है कि बिम्बों का निष्पत्ति प्राप्त वास्तविक अनुभूतियों और काल्पनिक अनुभूतियों दोनों से समान रूपेण सम्भव है ।

ఐదే, పే. 217.

17. చైతన్య శిఖరం, మంటలూ మానవుడు కావ్యసమీక్ష, సం. జి.వి. సుబ్రహ్మణ్యం, నవోదయ సాహిత్య సంస్కృతిక సంస్థ, హైదరాబాదు, 1951, పుట. 38.

18. ముదిగొండ వీరభద్రయ్య, నాదేశం - నా ప్రజలు, విప్లవ కావ్య విమర్శ, స్వరమాధురి, నల్లగొండ, 1985, పుట. 76.

19 ఇరివెంటి కృష్ణమూర్తి, కవి సమయములు, యువభారతి, సికింద్రాబాదు, 1987, పుట. 151.

20. జి.వి. సుబ్రహ్మణ్యం, సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు, పుట. 672.

21. గుంటూరు శేషేంద్ర శర్మ, రక్తరేఖ ( నా డైరీ ) . ఇండియన్ లాంగ్వేజ్ ఫోరమ్, హైదరాబాదు, 1993, పుట. 48 - 49.

22. A symbol as I understood it is the form of one plane that represents a truth of another, Sri Aurobindo, letter on Yoga, Centenery Edition, Vol. 23, Page, 954.

23. ముదిగొండ వీరభద్రయ్య, కళాతత్త్వ శాస్త్రం, పుట. 110.

24. జి.వి. సుబ్రహ్మణ్యం, సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు, పుట.672.

...

# ఉపసంహారం

ఈ అనంతమైన విశ్వంలో భిన్న జాతులకు, భిన్న మతాలకు, భిన్న భాషలకు, భిన్న సంప్రదాయాలకు చెందిన వ్యక్తులున్నారు. వారి వారి జీవన శైలులలో ఎన్నో వైవిధ్యాలున్నాయి. ఎవరి సంస్కృతి వారిది. ఎవరి ఆచార వ్యవహారాలు వారివి. కాని కవి భావన మానసిక శక్తుల్లో, కళా, శాస్త్రీయమైనది. అదొక్కటే సార్వత్రిక సాదృశ్యాన్ని (Universal analogy) గ్రహించగలదు. అసంబద్ధమైన వాటి మధ్య సంబంధమే కవిత్వానికి అర్థవత్వమిస్తుంది. సార్వత్రిక సాదృశ్యజ్ఞానమే మన అనుభవాన్ని అర్థవంతం చేస్తుంది. శాస్త్రమూ, తత్వమూ వాటి విశిష్ట పద్ధతుల్లో, సారూప్యతన్, ఏక సూత్రతన్ సాధించటానికి ప్రయత్నిస్తాయి. శాస్త్రం సాధ్యమైనంత వరకు గణితశాస్త్రీయ సమీకరణాల ద్వారానూ, తత్వం అమూర్తమైన ప్రత్యయాల ద్వారానూ ఏక సూత్రతని సాధిస్తుంది. ఐతే వీటిలా భిన్న పరిభాషలో కాకుండా అనుభవాన్ని అనుభవంలాగే సజీవంగా అర్థవంతం చేసేది కవిత్వ మొక్కటే. మానవ అనుభవంలోని ఏక సూత్రతని ఆవిష్కరించడం ద్వారా ప్రపంచాన్ని అర్థం చేసుకోవటానికి ప్రయత్నించ వచ్చు. మహాకవులు ప్రకటించే ఉదాత్త భావాలలో ఆశ్చర్యం గొలిపే ఏకవాక్యత గోచరిస్తుంది. విశ్వ సాహిత్య జ్ఞానం తత్వానికి దారి తీస్తుంది. తులనాత్మక సాహిత్యం విశ్వసాహిత్యం. అందుకనే ఈనాడు రచయితలు, పండితులూ కూడ

తులనాత్మక సాహిత్య పరిశీలన పట్ల శ్రద్ధాశక్తులు ప్రదర్శిస్తున్నారు.

మొదటి నుంచీ భారతీయ సాహిత్య రంగానికి గల ఆదర్శం విశ్వజనీనత. దీనికి రెండు సాహిత్యాల మధ్య గల సామ్యాన్ని ప్రదర్శించడమే కాదు తులనాత్మక సాహిత్య పరిశీలన లక్ష్యం. అది సమగ్ర అవగాహనకు దోహదం చేయాలి. సాహిత్యాంశాల మధ్య ఏకత్వాన్ని చూసేందుకు తోడ్పడాలి. తులనాత్మక సాహిత్య అధ్యయన ఆవశ్యకతను గుర్తించే ఈనాడు విశ్వ విద్యాలయాలలో తులనాత్మక పరిశీలన ఒక అధ్యయన శాఖగా రూపొందింది. తులనాత్మక పరిశీలనకి పరిశీలకుడు బహుభాషాభిజ్ఞుడై ఉండాలి. కనీసం రెండు భిన్న భాషలలో నిష్ణాతుడై ఉండాలి. అయితే రెండు భిన్న సాహిత్యాల మధ్య జరిగే తులనాత్మక పరిశీలనమే తులనాత్మక సాహిత్యం కాదు. ఒకే సాహిత్యానికి చెందిన యిద్దరు కవులనో లేక రెండు కావ్యాలనో లేక రెండు ప్రక్రియలనో పరిశీలించడం కూడా తులనాత్మక సాహిత్యం అవుతుంది.

తులనాత్మక సాహిత్య విషయాలుగా అయిదంశాలు గుర్తించబడ్డాయి. అవి ప్రభావ పరిశీలన, సాహిత్య చరిత్ర పరిశీలన, వస్తుపరిశీలన, ప్రక్రియా పరిశీలన, అనువాదం. [1]

ప్రభావ పరిశీలన :-

ఒక్కొక్కసారి ఇద్దరు కవుల మధ్య సామ్యం కనిపించవచ్చు. సామ్యం ఉన్నంత మాత్రాన ఒక కవి మరొక కవి ప్రభావానికి పాల్పడినట్లుగా అనుకోకూడదు. ప్రభావసామ్యాలు విభిన్నాలు. ఒక్కొక్కసారి విభిన్న సంస్కృతులకు చెందిన కవుల మధ్య భావ సామ్యం గోచరించవచ్చు.

సాహిత్య చరిత్ర పరిశీలన :-

ఇది కూడ తులనాత్మక సాహిత్యంలోని ఒక ముఖ్యాంశం. వివిధ ప్రక్రియలు గల రెండు సాహిత్యాలను తులనాత్మకంగా పరిశీలించడం దీని ధ్యేయం. ప్రక్రియలతో పాటు ఆ సాహిత్య సంప్రదాయాలను కూడా పరిశీలించడం అవసరం.

వస్తు పరిశీలన :-

ఒక భాష నుంచి మరొక భాషకు ఇతివృత్తం, భావం మొదలైనవి వ్యాపిస్తూ ఉంటాయి. దీనినే వ్యాపక సిద్ధాంతమని వ్యవహరిస్తారు.

## ప్రక్రియా పరిశీలన :-

వస్తువులాగా ప్రక్రియ కూడా గమనశీలం కలది. ఆంధ్ర సాహిత్య పరిచయ ఫలితంగా భారతీయ సాహిత్యంలో భాగంగా, నవల, ఆఖ్యకథ మొదలైన నూతన ప్రక్రియలెన్నో చోటు చేసుకున్నాయి. ఈ ప్రక్రియలు లేని ఆధునిక సాహిత్యం లేదు.

## అనువాదం :-

తులనాత్మక సాహిత్య పరిశీలనలో రెండు భాషల మధ్య వారిధి వంటిది అనువాదం. భాషల మధ్య మధ్యవర్తిగా అనువాదాన్ని కొందరు అభివర్ణించారు.

ఆలోచన వ్యుత్పత్తి, వికాసాలను గమనించినప్పుడు కావ్యకళకు సంబంధించిన వికాసం గోచరిస్తుంది. ప్రపంచ మానవ వికాసంలో ప్రపంచా మానవ ఆలోచనల వికాసం వ్యష్టిగా సాగినా సమిష్టిగా చైతన్యాన్ని అవగాహనని అందిస్తాయి. ఆ ఏక సూత్రతని అన్వయం చేసుకోవడానికి తోడ్పడే అధ్యయనాలలో పారిభాషిక పదాల తులనాత్మక అధ్యయనం ఒకటి. ఈ అధ్యయనం ప్రభావ పరిశీలన కిందకి వస్తుంది.

'' తులనాత్మక సాహిత్యంలో పరస్పర భావవినిమయాలు చారిత్రక సామాజిక నేపథ్యాలలో పరిశీలించినపుడే తులనాత్మక పరిశీలన ధ్యేయాన్ని అందుకోగలవు. ఒకనాడు సంస్కృతం ఎలా భారతీయ భాష అయిపోయిందో ఈనాడు ఇంగ్లీషు కూడా అలాగే భారతీయ భాషగా మారిపోయి ఇండో ఇంగ్లీషు భాషగా ఒక ప్రత్యేక రూపాన్ని ఏర్పరచుకొంది. మొత్తం మీద తులనాత్మక పరిశీలనను మానవ చరిత్ర ప్రస్థానంలో రూపొందిన భిన్న సంస్కృతుల సమ్మేళనాత్మక వ్యక్తీకరణంగా భావించవచ్చు. తులనాత్మక సాహిత్యం సామాజిక వాస్తవికత, కళాత్మక సత్యంగా రూపొందే విధానంలోని సామాన్యాంశాలను వ్యాఖ్యానించే శాఖ.'' 2.

అలంకారశాస్త్రమనేది ఒక భాషకి, ఒక జాతికి సంబంధించినది కాదు. విశ్వజనీనతకు సంబంధించినది. దర్శనానికి, సృజనకి సంబంధించినది. లలిత కళలలో అందులోను ఉత్కృష్టమైనది కవిత్వం. ఆ కవిత్వానికి హేతువుగా ప్రతిభ అని ప్రాచ్యులు, ఇమాజినేషన్ అని పాశ్చాత్యులు పేర్కొన్నారు. భాషలు, కాలాలు వేరైనా వారి ఆలోచనా ధారలో సారూప్యత గోచరించింది.

కావ్యకళకు తల్లి, వేరు లాంటిది ప్రతిభ. పాశ్చాత్యుల దృష్టిలో ఇమాజినేషన్. ఈ రెండింటి యొక్క తులనాత్మక అధ్యయనం వల్ల, కవితా కళకు మూలమైన శక్తుల గురించి ప్రాచ్యపాశ్చాత్య

రంగంలో జరిగిన ఆలోచనలను సమీక్షించడం అయినది. ఈ సమీక్షకు ఫలం భారతీయుల ప్రతిభ అనే కావ్యహేతువులో పాశ్చాత్యుల ఇమాజినేషన్, ఫాన్సీ, జీనియస్ మొదలగు అంశాలన్నీ గతార్థాలౌతాయని నిశ్చయించడమైనది.

ప్రతిభను ప్రదర్శించే కావ్యాంగాలలో ప్రాచీనమైన అలంకారాలే కాక నవీనమైన భావ చిత్రాలు, ప్రతీకలు అనే వాటి గురించి పాశ్చాత్యుల దృక్పథంతో వివరించడమైనది. ఈ అధ్యయనం ఇటువంటి కావ్యశాస్త్రంలో జరిగే అనంతమైన తులనాత్మక అధ్యయనాలలో ఒకచిన్న తరంగం లాంటిది. దీనిలో కొంత కృషి చేయడానికి అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ కృషి సహృదయులకు ఏ మాత్రం సంతృప్తిని కలిగించినా ఈ పరిశోధన సఫలమైనట్లే.

• • •

## జ్ఞాపికలు


1. చల్లా రాధాకృష్ణ శర్మ, తులనాత్మక సాహిత్యం, లక్ష్మీ నారాయణ గ్రంథమాల, మధుర, 1993, పుట. 173.

2. సి. ఆనందారామం, తులనాత్మక సాహిత్యం - నవలా ప్రక్రియ వ్యవస్థాగత దృక్పథం, పద్మావతీ ఆర్ట్ ప్రింటర్స్, హైదరాబాదు, 1990, పుట. 5.


...

## ఉపయుక్త గ్రంథ సూచి


1. అప్పకవి, కాకునూరి : అప్పకవీయము, మద్రాసు, వావిళ్ళ రామస్వామి,శాస్త్రులు, 1934.

2. ఆనందవర్ధనుడు : ధ్వన్యాలోకం

3. ఆనందారామం, సి. : తులనాత్మక సాహిత్యం - నవలా ప్రక్రియ, (వ్యవస్థాగతదృక్పథం), హైదరాబాదు, పద్మావతీ ప్రింటర్స్, 1995.

4. కృష్ణమాచార, నండూరు : కావ్యాలోకము, హైదరాబాదు, తెలుగు అకాడమి, 1953.

5. కృష్ణమూర్తి, ఇరివెంటి : కవి సమయములు, సికింద్రాబాదు, యువభారతి, 1957.

6. రాజశేఖరుడు, : కావ్యమీమాంసా, వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు, హైదరాబాదు, నాగలక్ష్మి ఆర్ట్‌ప్రింటర్స్.

7· రాధాకృష్ణ శర్మ, చల్లా : తులనాత్మక సాహిత్యం, మధుర, లక్ష్మీనారాయణ గ్రంథమాల, 1993·

8· రామరాజ భూషణుడు : కావ్యాలంకార సంగ్రహము, వివరణ : సన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి, సికిందారాబాదు, యం·శేషాచలం అండ్ కంపెనీ, 1987·

9· రామలింగారెడ్డి, కట్టమంచి : కవిత్వతత్త్వ విచారం·

10· రాఘవయ్యం గారు : కావ్యాత్మ, హైదరాబాదు, పాపు పబ్లికేషన్స్, 1995·

11· దండి : కావ్యాదర్శః, అను· పుల్లెల శ్రీరామ చంద్రుడు, ఆంధ్రప్రదేశ్, సాహిత్య అకాడమి, 1981·

12· వరసింహారావు, యస్·ఎల్· : ఆంధ్రమహాభారతం - అలంకార సమీక్ష, హిందూపురం, లేపాక్షి ఆర్ట్ ప్రింటర్స్, 1981·

13. నారాయణ రెడ్డి, సి. : ఆధునికాంధ్ర కవిత్వము - సంప్రదాయములు, ప్రయోగములు, హైదరాబాదు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1981.

14. భరతుడు, : నాట్యశాస్త్రం, అను. పోణంగి శ్రీరామ అప్పారావు, సికింద్రాబాదు, అజంతా ప్రింటర్స్.

15. భామహుడు : కావ్యాలంకారః, వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు, హైదరాబాదు, నాగలక్ష్మి ఆర్ట్ ప్రింటర్స్.

16. మమ్మటుడు : కావ్యప్రకాశం, వ్యాఖ్య : పుల్లెల శ్రీరామచంద్రుడు, హైదరాబాదు, సంస్కృతభారతి ప్రచారసమితి, 1995.

17. వాగ్భటుడు : వాగ్భటాలంకారం.

18. వామనుడు : కావ్యాలంకార సూత్రాణి, అను. వేదాల తిరువేంగళాచార్యులు, గుంటూరు, 1995.

19. వీరభద్రయ్య, ముదిగొండ : కళాతత్త్వ శాస్త్రం - మౌలికాంశ వివేచన, హైదరాబాదు, జాతీయ సాహిత్య పరిషత్తు, 1993.

20. వీరభద్రయ్య, ముదిగొండ : నా దేశం - నా ప్రజలు (విప్లవ కావ్యవిమర్శ), నల్లగొండ, స్వరమాధురి, 1985.

21. శేషేంద్రశర్మ, గుంటూరు : ఆధునిక మహాభారతం (నా దేశం - నా ప్రజలు) హైదరాబాదు, ఇండియన్ లాంగ్వేజి ఫోరమ్, 1993.

22. శేషేంద్రశర్మ, గుంటూరు : కవిసేన మేనిఫెస్టో, హైదరాబాదు, ఇండియన్ లాంగ్వేజి ఫోరమ్, 1992.

23. శేషేంద్రశర్మ, గుంటూరు : రక్తరేఖ (నా డైరీ), హైదరాబాదు, ఇండియన్ లాంగ్వేజి ఫోరమ్, హైదరాబాదు, 1993.

24. సంజీవదేవ్, సూర్యదేవర : చేమకూర్తి, శేషగిరిరావు, లలితకళలు సమీక్ష - వికసిన చరిత్ర, సికింద్రాబాదు, యువభారతి, 1983.

25. సంపత్కుమారాచార్య, కోవెల : కావ్యం - కవిసామ్యం, వరంగల్లు, శ్రీలేఖ సాహితి, 1993.

26. సత్యనారాయణ, విశ్వనాథ : కావ్యానందము, విజయవాడ, అరవింద ప్రచురణలు, 1972.

27. సుందరం, ఆర్వీయస్ : ఆంధ్రుల జానపద విజ్ఞానం, హైదరాబాదు, యువభారతి, 1982.

28. సుబ్రహ్మణ్యం, జి.వి. : ఆంధ్రసాహిత్య విమర్శ - ఆంగ్లప్రభావం, సికింద్రాబాదు, యువభారతి, 1983.

29. సుబ్రహ్మణ్యం, జి.వి. : సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు, హైదరాబాదు, తెలుగు అకాడమి, 1991.

## వ్యా సా లు

1. చైతన్య శిఖరం, మంటలూ - మానవుడు కావ్యసమీక్ష, సం. జి.వి. సుబ్రహ్మణ్యం, హైదరాబాదు, నవోదయ సాహిత్య సాంస్కృతిక సంస్థ, 1951.

2. తెలుగులో పరిశోధన, రజతోత్సవ సంచిక, హైదరాబాదు, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకా డమీ, 1987.

## అదనపు గ్రంథసూచి


1. గణపతి శాస్త్రి, చర్ల : సాహిత్య సౌందర్య దర్శనము సమగ్రాలంకార శాస్త్రము. హైదరాబాదు. లలితాప్రెస్. 1972.

2. కేతన, మూలఘటిక : ఆంధ్రభాషాభూషణం. తెనాలి.

3. చిన సీతారామాచార్యులు, వఝల : ముక్త్యలక్షణ కౌముది. తణుకు. 1974.

4. పద్మావతి, ఎస్. : ఆధునికాంధ్ర కవిత్వం - కావ్యబింబ పరికల్పన. హైదరాబాదు. సమన్వయ పబ్లికేషన్స్. 1986.

5. రంగాచార్యులు, చెలమచర్ల : ఆంధ్రప్రతాపరుద్రయశోభూషణము. హైదరాబాదు. శ్రీనివాసా పబ్లికేషన్స్. 1972.

6. లక్ష్మీకాంతం, పింగళి : సాహిత్య శిల్పసమీక్ష. విజయవాడ. కాపిటల్ పబ్లికేషన్స్. 1981.

7. వీరభద్రయ్య, ముదిగొండ : సామాజిక సాహిత్య వ్యాసాలు, అమలాపురం,
అరుణశ్రీ ప్రింటర్స్, 1987.

8. వేంకటావధాని, దివాకర్ల : సాహిత్య సోపానాలు, హైదరాబాదు,
ఆంధ్రసారస్వత పరిషత్తు,

9. శారదాతనయుడు, : భావప్రకాశము, భావాలోకము :
జమ్ములమడక మాధవరామశర్మ, హైదరాబాదు,
ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడెమి,
ప్రచురణ.

## హిందీ గ్రంథములు

1. विमल कुमार : सौन्दर्य शास्त्र का तत्व, नयी दिल्ली,
राजकमल प्रकाशन, 1981

...

## ENGLISH BOOKS


1. Archivald Macliesh : Poetry and Experience, Cambridge, 1960.

2. Aurobindo : Letter on Yoga, Centenery Edition, Vol. 23.

3. Caloridge, S.T. : Biographia leteraria, Ed. Show Cross, Vol. I, Oxford, Oxford University Press, 1969.

4. Davidson, Donald : On metaphor - What metaphors mean (essay)

5. Grassart, G. : Words Worth Prose Works

6. Panday, K.C. : Comparative Aesthatics, Vol. II, Banaras. The Chokhamba Sanskrit Series Office, 1956.

7. Plato, : The Republic, Tra: Richard W. Sterling and William C.Scott New York, W. Morton, 1985.

8. Presscott : The Poetic Mind, New York, Great Seal Book, 1951.

9. Robers Nevilla : Shelley at work A Critical enquiry, Oxford, Clarandon Press, 1967.

10. Spuorgeon Caroline,F.E. : Shakespears imagery and what it tells us, Cambridge, The University Press, 1961.

11. Wellek Rene and Austin Warren : Theory of Literature, England, Penquin Book Ltd., 1982.

12. Wornock Mary : Imagination, Berkeley, University of California Press, 1978.


...

## ADDITIONAL ENGLISH BOOKS

1. Alexander, S. : Beauty and other forms of Value, London, Mac Millian and Co.Ltd., 1933.

2. Colling Wood, R.G. : The Principles of Art, London, Oxford University Press, 1958.

3. Day Lewis, C. : The Poetic Image, Great Britain, Alden Press, 1951.

4. Prickett, Stephen : Coleridge and words worth the Poetry of Growth, Cambridge, University Press, 1970.

5. Richards, I.A. : Principles of Literary Criticism, New Delhi, Universal Book Stall, 1971.

6. Viswanatham, K. : Essay in Criticism and Comparative Poetics, Waltair, Andhra University Press, 1977.

...